Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, ఆగస్టు 31, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## 'శాశ్వత మిత్రత్వం కాదు.. ప్రయోజనం'.. రాజ్‌నాథ్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: 'రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, లేదా శత్రువులు ఉండరని, శాశ్వత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. ట్రంప్ విధించిన సుంకాలు భారతదేశంతో సహా ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్న తరుణంలో రాజ్‌నాథ్ సింగ్ ఈ విధమైన వ్యాఖ్యలు చేశారు. ఎన్డీటీవీ డిఫెన్స్ సమ్మిట్ -2025లో సింగ్ మాట్లాడుతూ నేడు ప్రపంచం చాలా వేగంగా మారుతోందని, ప్రతిరోజూ కొత్త సవాళ్లు ఉద్భవిస్తున్నాయన్నారు.

# 50% సీలింగ్ ఎత్తివేత!

## పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల సవరణ బిల్లులు ఆమోదించిన మంత్రివర్గం



**2 బిల్లులు శాసనసభలో ఆమోదించి గవర్నర్ ఆమోదానికి పంపాలని నిర్ణయం**

**బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనకు వీలుగా బిల్లులు రూపొందించిన సర్కారు**

**బీసీలకు 42% రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు**

**గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్**

**వరద నష్టంపై నేడు జిల్లా కలెక్టర్లు, మంత్రులతో సీఎం సమీక్ష**

**కేబినెట్ భేటీ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు పొన్నం, పొంగులేటి**

హైదరాబాద్: రిజర్వేషన్లపై 50% గరిష్ట పరిమితి ఎత్తివేసి పంచాయతీరాజ్, పురపాలక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వే షన్లు కల్పించేందుకు వీలుగా రూపొందించిన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల సవరణ బిల్లులను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్ర శాసనసభలో ఈ రెండు బిల్లులను ఆమోదించి రాష్ట్ర గవర్నర్ ఆమోదం కోసం పంపాలని నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం శాసనసభ కమిటీ హాల్లో సమావేశమైన కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అనంతరం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు.

**బీసీ కోటా పెంపునకు అడ్డంకిగా**

నాటి బిల్లులు: బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు కల్పించేందుకు గత మార్చిలో శాసనసభలో రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్‌కు పంపించగా, ఆయన ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించడంతో ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. రిజర్వేషన్లపై 50% సీలింగ్ విధిస్తూ 2018లో పంచాయతీరాజ్ చట్టానికి, 2019లో మున్సిపల్ చట్టానికి నాటి సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సవరణ బిల్లులు బీసీ రిజర్వేషన్ల పెంపునకు అడ్డంకిగా మారాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లపై 50% సీలింగ్ ఎత్తివేసేందుకు గత మంత్రివర్గ సమావేశంలో ఆర్డినెన్స్‌లను ఆమోదించి గవర్నర్‌కు పంపించగా, ఆయన వాటిని సైతం ఆమోదించకుండా రాష్ట్రపతికి సిఫారసు చేశారని చెప్పారు. మరోవైపు పంచాయతీరాజ్ ఎన్నికలను సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలంటూ హైకోర్టు గడువు విధించిందని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో బీసీ రిజర్వేషన్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం ఇటీవల న్యాయ నిపుణులతో చర్చించిందని తెలిపారు. తాజాగా బీసీలకు 42% రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించిందని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించిందన్నారు. 50% సీలింగ్ ఎత్తివేసేందుకు వీలుగా ఆదివారం శాసనసభలో ప్రవేశపెట్టనున్న రెండు బిల్లుల ఆమోదానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్‌ల పేర్లను ప్రతిపాదించాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో వర్షాలు, వరదలతో సంభవించిన

(మిగతా 2వ పేజీలో)



# ప్రజాస్వామ్య పరిరక్షణకు కలిసి సాగుదాం

**కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారం గుప్పిట పట్టుకోవడానికి కుయుక్తులు**

**లౌకిక, ప్రజాతంత్ర శక్తులు ఏకమై తిప్పికొట్టాలి**

**సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: అధికారం కన్నా విపక్షంగా ఉంటూనే ప్రజా సమస్యలపై పోరాటాలకు కమ్యూనిస్టులు ఆసక్తి కనబరుస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మొన్నటి అధికార బదలాయింపులో కమ్యూనిస్టుల సహకారం ఎంతో ఉందని ఆయనన్నారు. శనివారం రవీంద్రభారతిలో సిపిఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నేత సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు పాల్గొని రెండు మౌనం పాటించారు. అనంతరం సురవరం సుధాకర్ రెడ్డికి చిత్రపటానికి

(మిగతా 2వ పేజీలో)



# చైనాకు చేరుకున్న ప్రధాని మోడీ

## నేడు జిన్‌పింగ్‌తో కీలక భేటీ

తియాంజిన్ (చైనా) : జపాన్ పర్యటన ముగించుకున్న ప్రధాని నరేంద్ర మోడీ శనివారం రాత్రి చైనాకు చేరుకున్నారు. ఆదివారం నుంచి రెండురోజుల పాటు ఇక్కడి తియాంజిన్‌లో జరిగే చైనా ప్రతిష్టాత్మక షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) వార్షిక సదస్సులో పాల్గొనడమే ప్రధాని మోడీ పర్యటన ప్రధాన ఉద్దేశం. అయితే ఈ నేపథ్యంలోనే చైనా అధినేత జి జింపింగ్‌తో ప్రత్యేకంగా సమావేశం కావడం, అమెరికా టారిఫ్‌లు, మార్కెట్ల ఒడుదుడుకుల క్రమంపై చర్చలు జరపడం, సమీక్షించుకోవడం భారత్‌కు అత్యంత ప్రధాన విషయం అయింది. ఆదివారం, సోమవారం షాంఘై సదస్సు జరుగుతుంది. ఇక్కడికి రష్యా అధినేత పుతిన్ రావడం కూడా కీలకం అయింది. ప్రత్యేకించి ఆదివారం చైనా అధ్యక్షులు జిన్‌పింగ్‌తో ప్రధాని భేటీకి రంగం సిద్ధం అయింది. ఈ రోజే షాంఘై సదస్సు విస్తృత స్థాయి సంప్రదింపులు కూడా జరుగుతాయి. 2020లో లద్ధాఖ్‌లో భారత్ చైనా సైనికుల ఘర్షణలు, సంబంధాల మధ్య ప్రతిష్టంభన క్రమేపీ సమసిపోవడం జరిగింది. ఏడేళ్ల తరువాత ప్రధాని మోడీ ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. జపాన్‌లోనే అక్కడి ప్రధాన పత్రికకు ప్రధాని మోడీ శుక్రవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత్ చైనా పటిష్ట బంధం అత్యవసరం అని, ఈ ప్రాంతం, పరస్పరమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో

(మిగతా 2వ పేజీలో)



# అసెంబ్లీ నేడు ఒక్కరోజే

## వర్షాకాల సమావేశాలు నేటితో ముగించాలని నిర్ణయం

**బీఏసీ సమావేశంలో ప్రతిపాదించిన రాష్ట్ర ప్రభుత్వం**

**ఆదివారం సభ ముందుకు 'కాళేశ్వరం'పై పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు.. చర్చ**

**ఆ తర్వాత స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేతకు సంబంధించిన బిల్లులు**

**15 రోజుల పాటు చర్చించాలని బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ప్రతిపాదన**

**ప్రభుత్వం అంగీకరించకపోవడంతో బీఆర్ఎస్ వాకౌట్**

హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు రెండోరోజు ఆదివారంతోనే ముగించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. పలు జిల్లాల్లో వర్ష బీభత్సం, గణేశ్ నిమజ్జనం తదితరాల నేపథ్యంలో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే కొద్ది విరామం తర్వాత మళ్లీ సమావేశాలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు శనివారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) భేటీలో ప్రభుత్వం ప్రతిపాదించినట్లు

(మిగతా 2వ పేజీలో)

## యూరియా కొరత

# తక్షణమే తీర్చాలి

**సచివాలయం వద్ద బిఆర్ఎస్ మెరుపు ధర్నా**

**అసెంబ్లీ సమావేశాల తొలిరోజు బీఆర్ఎస్ నిరసన**

**గన్‌పార్కు వద్ద యూరియా సంచులు, ప్లకార్డుల ప్రదర్శన**

**వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో ధర్నా**

**సచివాలయం ఎదుట బైఠాయింపునకు యత్నం**

**అదుపులోకి తీసుకుని తెలంగాణ భవన్‌కు తరలించిన పోలీసులు**



హైదరాబాద్ : యూరియా కొరత తక్షణమే తీర్చాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు సచివాలయం ఎదుట మెరుపు ధర్నాకు దిగారు. ప్రధాన గేటు వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులకు సరిపడా యూరియాను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం కెటిఆర్, హరీశ్‌రావు నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అసెంబ్లీ నుంచి వ్యవసాయ కమిషన్ వద్దకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీగా వెళ్లారు. కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చి కమిషనర్ కార్యాలయం ఎదుట వారు ధర్నాకు దిగారు. అక్కడ



# ప్రజాస్వామ్య పరిరక్షణకు కలిసి సాగుదాం

నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశనుండి జాతీయ స్థాయికి ఎదిగిన పాలమూరు ముద్దుబిడ్డ సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. తాను నమ్మిన సిద్ధాంతాలను తుదిశ్వాస వరకు ఆచరిస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. పేద ల జీవితాల్లో మార్పు రావాలని వారి కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని స మాజంలో అసమానతలు, అనాగరిక చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ ఎన్నో చైతన్యవంత కార్యక్రమాలు చేపట్టారన్నారు. మొదటి తరంలో సురవరం ప్రతాప్ రెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చారని, రెండోతరంలో జైపాల్ రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి రాజకీయాల్లో రాణించి విలువలను పెంపొందించారని కొనియాడరు. సుధాకర్‌రెడ్డి శాశ్వతం గా గుర్తుండి పోయేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పునరుద్ఘాటించారు. కేంద్రంలోని ప్రభుత్వం వన్ నేషన్, వన్ ఎ లక్షన్ పేరుతో అధికారాన్ని తన గుప్పిట్లో పెట్టుకోడానికి ప్రయత్నిస్తోందని విమర్శించా రు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకోసం జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని ఉపరాష్ట్రపతి అభ్యర్తిగా నెలిబెట్టినట్లు తెలిపారు. టిపిసిసి అధ్యక్షుడు, ఎంఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పాటు కమ్యూనిస్టులు బలపడాలని అన్నారు. సు రవరం సుధాకర్ రెడ్డి జీవనశైలి ఎల్లప్పుడు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలతో జాతీయ స్థాయికి ఎదిగిన సువరం సుధాకర్‌రెడ్డి కార్మిక సమస్యలపై, ప్రజా సమస్యలపై పోరాడిన గొప్ప కమ్యూనిస్టు అని నివాళులర్పించారు. సిపిఎం పో లిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు మాట్లాడుతూ.. సుధాకర్‌రెడ్డి వ్యక్తిత్వం, పనిపద్ధతి, నడక తీరు తనతో పాటు అనేక మందిపై చెరగని ముద్ర వేసిందన్నారు. ఆయన ఉదార వ్యక్తిత్వం, హుందాతనం క మ్యూనిస్టు ఉద్యమాలకు స్ఫూర్తి అని అన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మా ట్లాడుతూ- మార్క్ సూచించిన నూతన సమాజ నిర్మాణం కోసం సుధాకర్



రెడ్డి కృషి చేశారన్నారు. బిఆర్‌ఎస్ నేత వినోద్ కుమార్ మాట్లాడుతూ సురవరం సుధాకర్‌రెడ్డి ప్రభావం వ్యక్తిగతంగా తనపై ఎక్కువగా ఉందన్నారు. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, కార్యదర్శి కె. నారాయణ, సిపిఐ నేత, సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి విజయలక్ష్మి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంఎల్ఎ మల్‌రెడ్డి రంగారెడ్డి, సామ్యూల్, ఎంపి ఈటల రాజేందర్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తదితరు లు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి సురవరం సుధాకర్ రెడ్డిపై రూపొందించిన పాటల సీడీని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

# ఆర్థిక ఇబ్బందులతో ప్రాణం తీసుకోవాలనుకున్న దంపతులు

## భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు



హైదరబాద్: ఆ భార్యాభర్తలు ఒకరికొకరు తోడు.. నీడగా జీవనం సాగించాలనుకున్నారు. కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని భావించారు. అయితే వారిని ఆర్థిక ఇబ్బందులు వెంటాడాయి. అప్పుల బాధలు ఎక్కువయ్యాయి. దీంతో ప్రాణం తీసుకోవాలని భావించారు. ఎలా మృతి చెందాలో అర్థం కాలేదు. ప్రాణం తీసుకునే ధైర్యం లేకో.. ఏమో..ఒకరిని ఒకరు కత్తితో పొడుచుకొని చావాలని నిర్ణయించుకున్నారు. నాలుగు రోజుల పాటు ఒకరిని ఒకరు పొడుచుకున్నారు. ఈ క్రమంలో భర్త మరణించగా భార్య తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. గుంటూరు జిల్లాకు చెందిన ఆళ్ల రామకృష్ణారెడ్డి (45), రమ్యకృష్ణ(38)లు కేపీహెచ్‌బీ కాలనీలో ఉంటున్నారు. రామకృష్ణారెడ్డి ఓ యూట్యూబ్ ఛానల్‌లో పనిచేస్తుండగా భార్య గృహిణి. గతంలో నిర్వహించిన వ్యాపారాల్లో ఆర్థికంగా నష్టపోయారు. దీంతో అప్పులు పెరిగిపోయాయి. ఇద్దరూ కలిసి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఒకరికొకరు గాయపరుచుకోవాలని నిర్ణయించుకున్నారు. గత నాలుగు రోజులుగా ఒకరిని ఒకరు ఉదరభాగం, మణికట్టు, గొంతుపై గాయపరుచుకున్నారు. ఉదర భాగంలో తీవ్ర రక్తస్రావమై రామకృష్ణ శుక్రవారం మృతి చెందగా, రమ్యకృష్ణ తీవ్రంగా గాయపడింది. శనివారం ఉదయం రమ్యకృష్ణ 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించింది. కేపీహెచ్‌బీ పోలీసులు వెళ్లి చూడగా రామకృష్ణ మృతి చెందినట్లు గమనించారు. రమ్యకృష్ణ సోఫాలో కూర్చుని ఉంది. వెంటనే ఆమెను పోలీసులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి, కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, సెక్టార్ ఎస్ఐ శ్రీలతా రెడ్డిలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రామకృష్ణారెడ్డి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

**మూడు నెలల క్రితమే...**

వీరు మూడు నెలల క్రితమే నిర్ణయించుకున్నట్లు రమ్యకృష్ణ పోలీసులకు చెప్పినట్లు సమాచారం. శుక్రవారం రామకృష్ణ బలమైన గాయం చేయాలని రమ్యకృష్ణపై ఒత్తిడి చేయడంతోపాటు తనను తాను గాయపరుచుకునేందుకు యత్నించాడు. తీవ్ర రక్తస్రావంతో రామకృష్ణ మృతి చెందాడు. బెడ్ మొత్తం రక్తపు మరకలతో నిండిపోయింది. ఇదిలా ఉండగా పోలీసులు వచ్చే వరకు అపార్టుమెంట్‌లో ఏ ఒక్కరికి కూడా విషయం తెలియకపోవడం, కత్తితో తీవ్రంగా గాయాలు చేసుకున్నప్పటికి ఎవరూ అరవకపోవడం గమనార్హం.

**సూసైడ్ నోట్ రాసి...**

అవమానాలు భరించలేకపోతున్నాం... ఈ లోకంలో ఉండలేకపోతున్నాం. అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నాం అని రాసి ఉన్న సూసైడ్ నోట్‌ను పోలీసులు రామకృష్ణ గదిలో స్వాధీనం చేసుకున్నారు. పదిహేను రోజుల క్రితం రాసిన ఈ లేఖలో ఆర్థికం ఇబ్బందులుతో పాటు చేతి బదులుగా డబ్బులు ఇచ్చిన వారు తీర్చేందుకు సమయం ఇవ్వకపోవడం అవమానించడం వంటి వివరాలను రాసినట్లుగా ఉంది.

# ఎజెండాను రాత్రికి రాత్రే డిసైడ్ చేస్తామంటే ఎలా?: హరీష్‌రావు



హైదరాబాద్ : ప్రజా సమస్యలపై మాట్లాడకుండా.. రెండు రోజులే అసెంబ్లీ నిర్వహించి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీష్ రావు ఆరోపించారు. శనివారం బీఏసీ సమావేశం నుంచి అర్ధాంతరంగా బయటకు వచ్చిన ఆయన.. మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. శాసన సభలో వరదల పై చర్చించాలని కోరాం. ఫీజ్ రీయింబర్స్మెంటుపై మాట్లాడాలని కోరాం. యూరియా కొరత పై మాట్లాడాలి కోరాం. ప్రభుత్వ ఉద్యోగుల టీఏ, డీఏపై మాట్లాడాలనీ కోరాం. ప్రజా సమస్యలు మాట్లాడకుండా రెండు రోజులే సభ నిర్వహిస్తామని చెబుతున్నారు. మేం 15 రోజులు అసెంబ్లీని నిర్వహించాలని కోరాం. వరదపై మాట్లాడకుండా బురద రాజకీయం చేయాలని చూస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఎరువులపై చర్చించాలని ఇవాళ సభ నుంచి వాకౌట్ చేశాం. ప్రజా పాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమా..?. బీఏసీ సమావేశం అర్థం పర్థం లేకుండా పోయింది. రేపటి ఎజెండా ఏందో ఇప్పటి వరకు చెప్పలేదు. రాత్రికి చెబితే ప్రతిపక్ష ఎమ్మెల్యే లు ఎప్పుడూ ప్రిపేర్ అవ్వాలి. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం అని హరీష్‌రావు అన్నారు. ఇదిలా ఉంటే.. సభ ఎన్నిరోజులపాటు నిర్వహించాలన్నది రేపు(ఆదివారం) నిర్ణయిస్తామని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అంటున్నారు. "కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ పై రేపు సభలో చర్చ ఉంటుంది. బీసీ రిజర్వేషన్ల బిల్లు ను రేపు సభలో పెడతాం. బీఆర్‌ఎస్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలా? లేదా? అనేది స్పీకర్ నిర్ణయం తీసుకుంటారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజులు బ్రేక్ ఇచ్చి సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం ,వరదల నేపథ్యంలో.. మధ్య లో బ్రేక్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాం అని శ్రీధర్‌బాబు మీడియాకు తెలిపారు.

# అసెంబ్లీ నేడు ఒక్కరోజే



సమాచారం. అయితే ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌తో పాటు బీజేపీ, ఎంఐఎం పార్టీలు కూడా కనీసం 15 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని కోరినట్లు తెలిసింది. ఆ ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించక పోవడంతో భేటీ నుంచి బీఆర్‌ఎస్ వాకౌట్ చేసింది. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ పూర్తి నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు సమర్పిస్తారు. దీనిపై చర్చ అనంతరం పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులపై కూడా సభలో చర్చిస్తారు. స్థానిక సంస్థలతో పాటు మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లకు సంబంధించి ఉన్న గరిష్ట పరిమితిని ఎత్తివేస్తూ సవరణలు ప్రతిపాదిస్తారు. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 (ఎ)కు సవరణల ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు మార్గం సుగమం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**పీపీటీకి బీఆర్‌ఎస్ పట్టు**

పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు తమకు అవకాశం ఇవ్వాలని బీఏసీ భేటీలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. ఈ విజ్ఞాపనను పరిశీలిస్తానని స్పీకర్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇక కాళేశ్వరం నివేదికపై అసెంబ్లీలో జరిగే చర్చలో ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ పాల్గొనే అవకాశాలు కనిపించడం లేదు. అయితే సభలో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ ఇప్పటికే దిశా నిర్దేశం చేసినట్లు తెలిసింది. యూరియా కొరత, వరద బీభత్సం, విష జ్వరాలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలు తదితర ప్రజా సమస్యలపై చర్చించాలని బీఏసీ సమావేశంలో బీఆర్‌ఎస్ ప్రతిపాదించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, హరీశ్‌రావుతో పాటు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ శాసనసభా పక్షం నాయకుడు ఎ.మహేశ్వర్‌రెడ్డి ఈ భేటీలో పాల్గొన్నారు. ఇక శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండలి బీఏసీ సమావేశంలో భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబుతో పాటు డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మహేశ్‌కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు పాల్గొన్నారు.

# 50% సీలింగ్ ఎత్తివేత!

ప్రాణ, ఆస్తి నష్టంపై ఆదివారం సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఇన్‌చార్జి మంత్రులతో సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. వర్షాలతో జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లు, రైల్వే లైన్లు, చెరువులకు జరిగిన నష్టంపై సమగ్ర అంచనాలను సిద్ధం చేసి పూర్తి వివరాలతో ఈ సమావేశానికి రావాల్సిందిగా మంత్రివర్గం వారిని ఆదేశించిందని తెలిపారు. అత్యవసరంగా చేపట్టాల్సిన పునరుద్ధరణ, మరమ్మతు పనులకు ఈ సమీక్షలో సీఎం ఆమోదం తెలుపుతారన్నారు. గోవుల సంక్షేమానికి విధివిధానాలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. గోవుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, సీఎస్ఆర్, ఇతర మార్గాల్లో నిధుల సమీకరణ తదితర అంశాలతో ఒక పాలసీని రూపొందించినట్టు పొంగులేటి తెలిపారు. ఇలావుండగా ప్రాజెక్టులకు వచ్చే వరదలను కచ్చితంగా అంచనా వేసేందుకు అవసరమైన సాంకేతిక పరికరాల సమకూర్చుకోవడానికి కావాల్సిన కేంద్ర నిధుల కోసం నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టులో చేరాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. గత ప్రభుత్వం 2022-23 రబీ సీజన్‌లో సమీకరించి మిల్లర్లకు కేటాయించిన ధాన్యంలో ఇంకా 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదని, ఆ ధాన్యానికి సంబంధించిన డబ్బులను రికవరీ చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని పొంగులేటి తెలిపారు. డబ్బులు చెల్లించని మిల్లర్లపై పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టాలని తీర్మానించామన్నారు. మత్స్య సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో వాటిలోని సభ్యులనే పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# చైనాకు చేరుకున్న ప్రధాని మోడీ

ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ పటిష్ట బంధం మైలురాయి అవుతుందని తెలిపారు. చైనా భారత్ నేతల మధ్య సంప్రదింపుల పైనే ప్రపంచం దృష్టి కేంద్రీకృతం అయింది. ఇక్కడి పరిణామాలను అమెరికా నిశితంగా పరిశీలిస్తోంది. జిన్‌పింగ్‌తో చర్చల దశలో ఇరు దేశాల ఆర్థిక సంబంధాలు దిశలో అంగీకారానికి వీలుంది. ఇక అమెరికా మార్కెట్ ప్రతిబంధకాల దశలో భారతీయ సరుకులకు చైనా మార్కెట్ అవకాశాలపై కూడా సమీక్ష జరుగుతుందని భావిస్తున్నారు. తియాంజిన్ సమ్మిట్‌లోనే పలువురు నేతలతో చర్చల సందర్భంగా ట్రంప్ సుంకాల విషయంపై కూడా ప్రధాని సమీక్షించే అవకాశం ఉంది. చాలా వ్యూహాత్మక పరిణామాల తరువాతనే చైనాలో ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు జరిగాయి. పదిహేను రోజుల క్రితమే చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భారత్‌లో పర్యటించి వెళ్లారు. విదేశాంగ మంత్రి జైశఃకర్‌తో, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్‌లో చర్చించారు. ఈ క్రమంలోనే చైనా షాంఘై సదస్సుకు మోడీ పర్యటన ప్రా ధాన్యతను సంతరించుకుంది. ఇరుదేశాల మధ్య సరిహద్దు సమస్యల పరిష్కారం దిశలో ఇప్పటికే కుదిరిన సైనికాధికారుల స్థాయి అంగీకారాలను అమలు చేయడం ద్వారా ఇకపై వివాదాలు తలెత్తకుండా చేసేందుకు కూడా చైనా, భారత్ నేతలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. గతంలో ప్రధాని మోడీ 2018లో చైనాలో షాంఘై సదస్సులో పాల్గొనే ందుకు వచ్చారు. మరుసటి సంవత్సరం చైనా అధినేత జిన్‌పింగ్ భారత్‌కు వచ్చి వెళ్లారు. ఈ రెండు సందర్భాలలోనూ ఇరువురు నేతల మధ్య ఇష్టాగోష్టిగా పలు విషయాలు ప్రస్తావనకు వచ్చాయి. తరువాతి దశలో సరిహద్దు ఘర్షణల నివారణకు మార్గం ఏర్ప డింది. భారత్ చురుకైన ప్రాతినిధ్యం క్రమంలో షాంఘై సదస్సు నుంచి అమెరికా టారీ ఫ్‌లపై సమన్వయ రీతిలో వ్యూహాత్మక చర్యలకు అధికారికంగా కానీ లేక అంతర్గత స్థా యిలో కానీ అంగీకారం కుదిరేందుకు వీలుందని విశ్లేషిస్తున్నారు. చైనా ఉత్తం ్ప్రాంతం లో ఉన్న తియాంజిన్ బోహాయి సముద్ర తీరంలోని పెద్ద పట్టణం.రష్యా, టర్కీ , ఇరాన్, పాకిస్థాన్ ఇతక దేశాధినేతల ఆగమనంతో ఇక్కడనే రష్యా ఉక్రెయిన్ యుద్ధ నివారణ విషయాలు కూడా ప్రస్తావనకు వస్తాయని అంతర్గత అజెండాలో స్పష్టం అయింది.

# కేబినెట్ కీలక నిర్ణయం..

## కోదండరామ్, అజారుద్దీన్‌లకు గుడ్‌న్యూస్

హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులో భాగంగా ప్రొఫెసర్ కోదండరామ్ , మాజీ క్రికెటర్ అజారుద్ధీన్‌లకు కేబినెట్ శుభవార్త అందించింది. గవర్నర్ కోటాలో వీరిద్దరిని ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయాలని తీర్మానించింది. కొద్ది రోజుల క్రితం సుప్రీం కోర్టు ఆదేశాలతో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్‌ల ఎమ్మెల్సీ నియామకం రద్దైన విషయం తెలిసిందే. ఆ తర్వాత రెండు ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ జారీ అయింది. తాజాగా మరోసారి కోదండరామ్‌ను, అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్ధీన్‌కు ఎమ్మెల్సీ సీటును పక్కా చేసింది. రాష్ట్ర కేబినెట్ ఈ విషయాన్ని తీర్మానించి గవర్నర్‌కు పంపించింది. దీంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎదురు చూస్తున్న అజారుద్ధీన్‌ను అనూహ్యంగా ప్రభుత్వం ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది.

# బిహార్ సీఎం అభ్యర్థిని నేనే

ఆరా(బిహార్): బిహార్‌లో మహాఘఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తానేనంటూ ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్ ప్రకటించుకున్నారు. శనివారం ఆరా జిల్లాలో ఓటర్ అధికార్ యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ సమక్షంలోనే ఈ పరిణామం చోటుచేసుకుంది. బిహార్ సీఎం అభ్యర్థి ఎవరన్న దానిపై రాహుల్ గాంధీ ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదు. ఆరా ర్యాలీలో తేజస్వీ మాట్లాడుతూ..తాను ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాల్నే సీఎం నితీశ్ కుమార్ అమలు చేస్తున్నారని ఆరోపించారు. 'ముందు నేను వెళ్తుంటే ప్రభుత్వం వెనుక వస్తోంది. కాపీ కొట్టే సీఎం కావాలా? ఒరిజినల్ సీఎం కావాలా?'అంటూ ప్రజలను ప్రశ్నించారు. మహాఘఠ్ బంధన్ తరఫున అసలైన సీఎం అభ్యర్థి తానేనంటూ ప్రకటన చేశారు. రాహుల్ గాంధీ మాత్రం మౌనంగా ఉండిపోయారు. దీంతో తేజస్వి...కాంగ్రెస్ జాతీయ పార్టీయే అయినప్పటికీ బిహార్‌లో ఆర్‌జేడీ పెద్దన్న అని, తమదే పైచేయి అన్న అర్థంలో మాట్లాడారు.

# యూరియా కొరత తక్షణమే తీర్చాలి

పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని తరలించారు. ఈ క్రమంలో బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు ఉన్న పోలీసు వ్యాన్ సచివాలయం వద్దకు చేరగానే తమకు వాంతులు వస్తున్నాయని, వ్యాన్ ఆపాలని బిఆర్‌ఎస్ నాయకులు పోలీసులపై ఒత్తిడి తెచ్చారు. అయినా వాహనం ఆపకుండా వెళుతుండడంతో వారు బలవంతంగా వ్యాన్ నుంచి దిగడానికి ప్రయత్నించడంతోపాటు విధిలేని పరిస్థితిలో పోలీసులు వాహనాన్ని నిలిపివేశారు. దీంతో వ్యాన్ ఆపగానే కెటిఆర్, హరీష్‌రావు సహా బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు అందులో నుంచి దిగి పరుగెత్తుకుంటూ వెళుతూ సచివాలయం ఎదుట మెరుపు ధర్నాకు దిగారు. పోలీసులు అక్కడికి కూడా చేరుకుని వారిని అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. కాగా, పోలీసులు అదుపులో ఉన్న బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు ఏ విధంగా తప్పించుకుని సచివాలయం వద్ద ధర్నాకు దిగారని సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై నగర పోలీసు కమిషనర్ సి.వి.ఆనంద్‌ను నివేదిక ఇవ్వాలని కోరినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, అంతకుముందు యూరియా కొరత తక్షణమే తీర్చాలని డిమాండ్ చేస్తూ బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు సచివాలయం ప్రధాన గేటు వద్ద బైఠాయించారు. మాజీ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో ఇనుప కంచెలను, పోలీసు ఆంక్షలను లెక్క చేయకుండా సచివాలయం ప్రధాన గేటు వద్దకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కెటిఆర్, ఇతర బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు ర్యాలీగా అక్కడికి చేరుకుని యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు.

# భూ నిర్వాసితులమైన మాదిగలకు న్యాయం చేయాలి



హైద్రాబాద్ ఆగస్టు30(వాయిస్ టుడే):యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణ భూనిర్వాసితులమైన మాదిగ సామాజిక వర్గాలకు తగిన న్యాయం చేయాలని యాదగిరిపల్లికి చెందిన మాదిగ లు (బూడిద వంశస్థులం) డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు శనివారం టెంపుల్ ఈవో ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాదిగలు మాట్లాడుతూ. తమకు కొండపైన దుకాణాలు కేటాయించడమే కాక అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ నియామకం ద్వారా స్వామివారి నిత్య కల్యాణంలో డప్పులు కొట్టేందుకు, భక్తుల చెప్పులు భద్రపరిచుట గురించి అవకాశం కల్పించాలని అన్నారు.

యాదగిరిగుట్ట మునిసిపాలిటీ/మండలం పరిధిలోని యాదగిరిపల్లి 3వ వార్డుకు చెందిన బూడిద వంశస్థులు (మాదిగలు). పూర్వకాలంలో మా పెద్దలు (బూడిద వంశస్థులు) స్వామివారికి, ఊరిలో (యాదగిరి పల్లి రెవిన్యూ పరిధిలో) వెట్టిచాకిరీ సేవలకు గుర్తింపుగా జీవనోపాధి కోసం అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం చేసుకునేందుకు యాదగిరిపల్లి రెవిన్యూ పరిధిలో 63, 75, 76, 114, 115, 116, 117 సర్వే నంబర్లల్లో సుమారు వందేళ్ల క్రితం సుమారు 30 ఎకరాలు భూమి అప్పటి ప్రభుత్వం కేటాయించింది. మా పూర్వీకుల ద్వారా మా వంశస్థులందరికి సంక్రమించిన వ్యవసాయ భూమి సాగు చేసుకునేవారము. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా గత ప్రభుత్వం అట్టి భూములను సేకరణ చేసియున్నది. ఇందులో సుమారు 32 మంది పట్టాదారులు సుమారు 350మందికి జీవనోపాధికి సంబంధించిన భూమికి ప్రభుత్వం తగినంత పరిహారం ఇవ్వకున్న ఆలయ అభివృద్ధి కోసం ఎలాంటి అభ్యంతరాలు లేకుండా అప్పగించాము. తరాలుగా జీవనోపాధి కోసం కేటాయించిన తమ వ్యవసాయ భూమి కోల్పోయి జీవనోపాధికి ఇబ్బందికరంగా మారింది. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా బతుకుతున్న మేము స్థిరాస్తులను ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు అప్పగించాము.

కానీ, ఎలాంటి స్థిర, చరాస్తులు కోల్పోని వారు ఒక్కొక్కరిగా కొండపైన చేరి కొంతమంది వ్యాపారులుగా చలామణి అవుతూ వర్తక సంఘం పేరుతో తిష్ట వేశారు. వారికి కేటాయించిన దుకాణాలు కూడా సబ్-లీజుకు ఇస్తున్నారు. వాస్తవానికి ఇటీవలే నిర్వహించిన టెండర్ల ద్వారా కొబ్బరికాయల దుకాణాలు ఒక్కొక్కటి రూ. 56,00,000, వ్రత మండపం వద్ద పూలు, పండ్లు రూ. 80,00,000/-, మొబైల్ భద్రపర్చేందుకు రూ. 2,22,22,222/- చొప్పున దేవస్థానానికి ఆదాయం సమకూరనుంది. శాశ్వత ప్రాతిపదికన కాకుండా ఒక్కో దుకాణానికి టెండర్లు నిర్వహిస్తే ఏడాదికి ప్రతి దుకాణానికి సుమారు సుమారు రూ. 2,00,00,000/- వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అయితే కొండపైన శ్రీస్వామివారి నిత్య కల్యాణంలో మామిడి ఆకులు సేకరించి తోరణాలు కట్టడం, ఆలయ పరిసరాలు శుభ్రం చేయడం, భక్తుల చెప్పులు భద్రపరిచే బాధ్యతలు, తదితర సేవలతో పాటు స్వామి వారి నిత్య కళ్యాణంలో మా కులవృత్తికి సంబంధించిన డప్పులు కొట్టేవారు. దేవస్థానం రెవిన్యూ పరిధిలో చనిపోయిన మృతదేహాలను తొలగించేవారు. వ్యవసాయకు భూములు కోల్పోయి భారీగా నష్టపోయినందున పైన పేర్కొనబడిన అంశాలు, విద్యార్హతను బట్టి ఉద్యోగాలు, అర్హత లేని వారికి అవుట్ సోర్సింగ్ లో నియామకం, మిగతా వారికి వర్తక సంఘంలో మాకు కూడా అవకాశం కల్పించి ఒక్కొక్కరికి ఒక్కొక్క దుకాణం కేటాయించాలి.

గతంలో మా పూర్వీకులు చేసిన సేవలను పరిగణలోకి తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఆలయంలో స్వామివారికి సేవలు చేసుకునే భాగ్యంతో పాటు మా బూడిద వంశస్థులకు జీవనోపాధి కల్పించాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

### పలుడిమాండ్స్ ఎలా ఉన్నాయి...

- మాదిగలమైన మా కోసం ఎలాంటి టెండర్ నిర్వహించకుండా వర్తక సంఘం తరపున చెప్పుల నిర్వహణ బాధ్యతలు ఇవ్వాలి.
- నిత్య కల్యాణంలో భాగంగా డప్పులు వాయించే అవకాశం కల్పించాలి.
- దేవస్థానంలోని అన్ని విభాగాల్లో ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించాలి.
- ఆలయ అభివృద్ధిలో భాగంగా భూ నిర్వాసితులకు మడిగెల కేటాయించాలి.
- వివిధ కారణాల చేత చనిపోయిన భక్తుల శవాలు తొలగించేందుకు అవకాశం కల్పించాలి.
- అర్హత గల చదువుకున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి.



## ఘనంగా అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం



శేరిలింగంపల్లి, ఆగస్టు 30 (వాయిస్ టుడే): హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద (భోజ) కార్యక్రమం శనివారం 147వ వారం పూర్తి చేసుకుంది. శనివారం చేపట్టిన ఆన్న ప్రసాద కార్యక్రమంలో సుమారు 2000 పాల్గొని భోజనం చేయడం జరిగింది. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న భోజన కార్యక్రమం లో వాలంటీర్లు భాధ్యత తో వ్యవ వారిస్తూ ముందుకు సాగడం పట్ల ప్రతి ఓక్క వాలంటరీకి హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. హెూప్ పౌండేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 2 వేల మంది పేదలు, నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు కడుపునిండ భోజనం అందుకోవడం జరిగిందని అన్నారు. ఉచిత భోజనం అందజేయడం పట్ల కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నరని, కోంతమంది కూలిలు మాట్లాడుతు తాము రోజంతా కష్టపడితేగాని పూట గడవదని కానీ ప్రతి వారం కొండ విజయ్ కుమార్ సారు భోజనం అందజేయడం గోప్ప ఉరట అని, భావోద్వేగంతో చెప్పరు. ఆకలితో అలమటిస్తున్న ఎందరో జీవితాలలో హెూప్ పౌండేషన్ ఒక ఆశను నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెూప్ పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఉప్పల్ పోలీసులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు జర్నలిస్టుల దృశ్యం. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)



ఉప్పల్ బగాయత్ వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి..అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటరీ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్, ఉప్పల్ డివిజన్ టిడిపి అధ్యక్షుడు తిక్క ప్రకాష్ తదితరుల దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## శ్రీ గణేష్ గడ్డ దేవస్థానంలో కృష్ణ వర్ణ ప్రత్యేక అలంకరణతో దర్శనమిస్తున్న సిద్ధి గణపతి



పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రుద్రారం గ్రామ శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయం పంచామృత అభిషేకము మరియు విశేష శ్రీ క్రిష్ణవర్ణంలో ప్రత్యేక అలంకరణతో దర్శనమిస్తున్న సిద్ధి గణపతి ప్రతిరోజు మహా యాగ హెూమం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు అనంతరం నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు నవరాత్రుల సందర్భంగా ప్రతి రోజు విశేష అభిషేకాలు అలంకరణతో పల్లకి సేవ వివిధ సాంస్కృతి సాంప్రదాయ భక్తిశ్రద్ధలతో భజన సంకీర్తనలతో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని ఆలయ ఈవో లావణ్య, కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో కాగితపు గణనాథుడు



కంటోన్మెంట్: ఆగస్టు 30 (వాయిస్ తోటి ప్రతినిధి): పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినూత్నంగా కాగితపు గణనాథుడుని తయారు చేసి పూజిస్తూ బోయిన్ పల్లి అర్ అర్ నగర్ లో సాయి ఆర్కేడ్ వాసులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఓల్డ్ బోయిన్పల్లిలోని ఆర్ఆర్ నగర్ లో శ్రీ సాయి ఆర్కేడ్ లో ఏర్పాటు చేసిన కాగితపు గణనాథుడు అందరిని ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాడు.గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అలంకరణ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు.దీపాల కాంతుల నడుమ గణపయ్య మండపం వెలుగులతో విరాజిల్లుతుంది.. దాదాపు 20 రోజుల పాటు శ్రమించి 80 కిలోల పేపర్ తో గణనాథుడిని తయారు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.. పర్యావరణ పరిరక్షణ నిమిత్తం గత ఆరు సంవత్సరాలుగా పేపర్ గణనాథుడిని ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ఆర్కేడ్ అపార్ట్మెంట్ ఆర్ ఆర్ నగర్ రోడ్ నెంబర్ 9. యోగి, సురేష్, వాసు, నరేష్, కిరణ్, కృష్ణ, అజిత్, గౌరవ్, ఆనంద్ రావు, మహేందర్, మరియు అపార్ట్మెంట్ నివాసులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపాలను దర్శించుకున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్

నాచారం ఆగస్టు30(వాయిస్ టుడే):నాచారం డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ పెయింటర్ అసోసియేషన్, భవాని నగర్, ఎర్రకుంట, మల్లాపూర్ లలోని వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆ గణనాధుని దివ్య ఆశీస్సులు పొందుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కో- కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్.ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, గంధమల్ల గోపి,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాచారం డివిజన్ కల్చరల్ ఇంచార్జ్ మంజులవాణి,కళావతి పాల్గొ న్నారు.



## మాజీ కౌన్సిలర్ రామారం శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో గణనాథులకు ప్రత్యేక పూజలు

కూకట్‌పల్లి, ఆగష్టు 30(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల సందర్భంగా ముష్కిపేట్, జనతానగర్, చిత్తారమ్మ నగర్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర మాజీ కౌన్సిలర్ రామారం శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో గణపతి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పాపిరెడ్డి నగర్‌లో ఏర్పాటు చేసిన మండపంలో ప్రత్యేక



## పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు

### పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఆగష్టు 30(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 11 %జ% బ్లాక్ రోడ్డులో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక మండపము వద్దకు ముఖ్య అతిథులుగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పూజలో పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మరియు ఇతర నాయకులు సదరు వినాయక మండప పెద్దలతో కలిసి విఘ్నేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు విఘ్నేశ్వర స్వామినీ ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండలనీ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర రెడ్డి,దొడ్ల రామిరెడ్డి,మాయ రాజయ్య, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి,తడికల రాజి రెడ్డి,మాయ బాలనర్శయ్య, తిరుపతి రెడ్డి,మల్లేశ్ యాదవ్,వంగూరి శరత్ రెడ్డి,మహేందర్ రెడ్డి,స్వామి,మల్ల రెడ్డి,కె వెంకట్ రెడ్డి,శ్రవణ్ గుప్త,గుమ్మాల దామోదర్ రెడ్డి,దొడ్ల సాయి రెడ్డి,రమేష్, సి వీ రమణా రెడ్డి,కూర జగదీశ్వర్,సాయి నాథ్ రెడ్డి,మహేష్,బట్టు నర్సింహ రెడ్డి,వీరచారీ,సత్యనారాయణ రెడ్డి, రవి, నరసింహ, లక్ష్మణ్,చెన్న కేశవరెడ్డి,శ్రీను మేస్త్రి,ప్రభాకర్,శ్రీకాంత్,మహిపాల్ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## రుద్రారం గ్రామ స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు మండల రుద్రారం గ్రామంలో శ్రీ గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని స్నేహ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సందీప్ గౌడ్ మరియు యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి మండపంలో ఆ గణనాధుని కి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదాత ప్రభు మాజీ వార్డు సభ్యులు స్వప్న నరేష్ రజిని కిరాణా జనరల్ స్టోర్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు స్నేహ యూత్ గణపతి మండపం ఆవరణంలో భజన సంకీర్తనలతో భక్తిశ్రద్ధలతో గణపతికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, వెంకన్న, మాజీ ఎంపీటీసీలు హరి ప్రసాద్ రెడ్డి మన్నె రాజు, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య మాజీ వార్డు సభ్యులు సందీప్ గౌడ్ శ్రీనివాస్ లక్ష్మారెడ్డి, రామ్ గోపాల్, ప్రభు, నారాయణరెడ్డి, పే%శీ%టేష్,నందీశ్వర్ ప్రభు, నాగరాజ్ గౌడ్, నరసింహ గౌడ్, నరేష్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, శివలింగం, జ్ఞానేశ్వర్, నరసింహారెడ్డి, వడ్ల కుమార చారి, వెంకట్ రెడ్డి,మరియు స్నేహ యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, గ్రామ ప్రజలు, వినాయక మండపల సభ్యులు, వివిధ సంఘాల యువకులకు, తదితరులు పాల్గొన్నారు.



## లాలాగూడ సెంట్రల్ హాస్పిటల్‌ను తనిఖీ చేసిన ఇండియన్ రైల్వే హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జగదీష్ చంద్ర

సికింద్రాబాద్, ఆగస్టు 30 ( వాయిస్ టుడే ప్రతినిధి): ఇండియన్ రైల్వే హెల్త్ సర్వీసెస్ (ఐఆర్‌హెచ్‌ఎస్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ జగదీష్ చంద్ర సికింద్రాబాద్ లాలాగూడ లోని సెంట్రల్ రైల్వే హాస్పిటల్ ను శనివారం తనిఖీ చేపట్టారు. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మలా రాజారాం, లాలాగూడ సెంట్రల్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఐ. శివనాగప్రసాద్ లతో కలిసి ఆసుపత్రిలో పర్యటించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ చంద్ర అధునాతన 2డి ఎకో మెషినరీ, ఆక్సిజన్ ప్లాంట్ మ్యాని ఫోల్డ్ రూమ్, ఫిజియోథెరపీ రూమ్, డెడికేటెడ్ కార్పొరేట్ బిల్లింగ్ సెక్షన్ కార్యాలలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రైల్వే ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు రైల్వే ఆసుపత్రిలో ఎన్నో రకాల సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. నూతనంగా ప్రారంభించిన సౌకర్యాల వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఆసుపత్రిలో వివిధ రకాల సౌకర్యాలను అభివృద్ధి చేసినందుకు వైద్య శాఖను ఆయన ప్రశంసించారు. ఈ అధునాతన రోగనిర్ధారణ సౌకర్యాలు,సేవలు చాలా ఉపయోగకరంగా, సౌకర్యవంతంగా ఉంటాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఆక్సిజన్ ప్లాంట్ అభివృద్ధికి పాటుపడిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు.



## సి.ఎస్.ఐ దక్షిణ భారత అధిపతిగా రూబెన్ మార్క్

సికింద్రాబాద్ ఆగస్టు 30 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణలోని వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవులంతా ఐక్యతను చాటుతూ క్రైస్తవుల అభ్యున్నతికి కృషి చేయాలని క్రైస్తవ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు.సీఎస్ఐ తెలంగాణ అధిపతి మోడరేటర్ రూబెన్ మార్క్ దక్షిణ భారత అధిపతిగా నియమితులైన సందర్భంగా సికింద్రాబాద్ వెస్లీ చర్చిలో సత్కార సభఏర్పాటు చేశారు.సత్కార సభకు సీఎస్ఐ, క్యాథలిక్, ప్రొటెస్టెంట్, పెంథకోస్ట్ తదితర క్రైస్తవ సంస్థల ప్రముఖులను, క్రైస్తవ మత పెద్దలు ఆయనను ఘనంగా సన్మానించారు. వారంతా కలిసి కట్టుగా మోడరేటర్ రూబెన్ మార్క్ ను పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ యావత్ క్రైస్తవ లోకం తెలంగాణ రాష్ట్రాభివృద్ధిని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుపరిపాలనను కోరుకుంటున్నదని, రాష్ట్రాభివృద్ధి. రేవంత్ రెడ్డి సమర్థవంత పాలన కోసం అండగా ఉందని చెప్పారు. ఎన్నికలకు ముందే రేవంత్ రెడ్డి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చెప్పిన మాట నిజమైందని వెల్లడించారు. క్రైస్తవుల్లోని పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతికి, సమాజాభివృద్ధికి పాటు పడే అవకాశం క్రైస్తవ నాయకులకు కూడా కల్పించాలని, క్రైస్తవ నాయకులకు మంచి పదవులు దక్కాలని కూడా ప్రార్ధనలు చేయాలని మత పెద్దలను ఆయన కోరారు. ఈకార్యక్రమంలోతెలంగాణలోనే వివిధ జిల్లాల నుండి క్రైస్తవ మత పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి: టి యు ఎఫ్

### రాహుల్ గాంధీకి తెలంగాణ ఉద్యమకారులు పోస్ట్ కార్డులు పంపిన

సికింద్రాబాద్, ఆగస్టు 30 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ గుండు దయానంద్ అధ్యక్షతన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి పోస్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ మేరకు శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని ఆర్ట్స్ కళాశాల వద్ద పోస్ట్ కార్డులు ఉద్యమం ద్వారా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై కృషిచేసిన ఉద్యమకారులను గుర్తించి, ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని, ప్రతి ఒక్క ఉద్యమకారుడికి 25000 రూపాయల పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి యు ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ ఆర్ కె భూపాల్, బి రాంబాబు, సురేందర్ రెడ్డి, శివకుమార్, అనంత లక్ష్మి, జానకి రెడ్డి, వి. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారిని సస్పెండ్ చేసిన కలెక్టర్

సూర్యాపేట ,ఆగస్టు 30(వాయిస్ టుడే ప్రతినిధి): మహిళా వ్యవసాయ విస్తరణ అధికారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ బాలకృష్ణను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు- జిల్లా కలెక్టర్ హెచ్చరిక. సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ తన కింది మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఒక మహిళా వ్యవసాయ విస్తరణాధికారితో అసభ్యంగా ప్రవర్తించినట్లు జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చింది.

గురువారం రాత్రి 10 గంటల సమయంలో తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ తన కింద పని చేసే తుంగతుర్తి మండలానికి చెందిన ఒక వ్యవసాయ విస్తరణ అధికారిణి తో ఫోన్ లో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఖచ్చితమైన ఆధారాలతో జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా, ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న జిల్లా కలెక్టర్ తక్షణమే తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ విషయంపై విచారణ నిర్వహించి వెంటనే నివేదిక సమర్పించాలని ఆయన జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు . జిల్లాలో మహిళా ఉద్యోగుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రజా ఉద్యమం అవసరం

### దీనికి ప్రతి ఇంటి నుండి ఒక వాలంటీర్ ముందుకు రావాలి...

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి....




సికింద్రాబాద్, ఆగస్ట్ 30 ( వాయిస్ టుడే ప్రతినిధి): మాదక ద్రవ్యాల వినియోగం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ఓ ప్రజా ఉద్యమం అవసరమని దీనికి ప్రతి ఇంటి నుంచి ఓ వాలంటీర్ ముందుకు వచ్చి డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తుపదార్థాలకు వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ లా విభాగం, విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ సంయుక్తంగా ఓయూ దూరేవిద్యా కేంద్రం ఆడిటోరియంలో శనివారం కంబాటింగ్ డ్రగ్ అబ్యూజ్ ఇన్ ఇండియా %-% లీగల్ అండ్ పాలసీ పర్ స్పెక్టివ్" అనే అంశంపై సదస్సుకు నిర్వహించారు. సదస్సుకు కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశంగా మనం మాదక ద్రవ్యాల వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఆధునిక సాంకేతికతతో ఏదైనా సాధించే దశకు చేరుకున్నామన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైతే, ఏ సాంకేతికత, అభివృద్ధి మనల్ని కాపాడలేవని హెచ్చరించారు. యువతకు చట్టాలపై అవగాహన ఉన్నా.. మత్తు పదార్థాలకు బానిసలై నేరాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి ఇంటి నుంచి ఒక్కరూ ఈ డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనకపోతే ఈ సమస్య నుంచి బయట పడలేమని అన్నారు. అనంతరం కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సీబీఐ పూర్వ సంయుక్త సంచాలకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... మాదక ద్రవ్యాల కట్టడితో పాటు దేశంలో చోటుచేసుకుంటున్న నేరాల్లో నిందితులకు శిక్షలు పడేందుకు న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థ కలిసి పనిచేయాలని సూచించారు. దేశంలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, నేరాల సంఖ్య పెరుగుతోందని ఆందోళ వ్యక్తం చేశారు. వీటి కట్టడికి పౌర సమాజాన్ని భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వాలు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలు, మద్యపానం, అవినీతి ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయని, వీటన్నింటి కట్టడిపైనా దృష్టి సారించాలని అన్నారు. స్వల్పంగా మద్యం అలవాటు నుంచే వ్యసనాలు అలవాటైతాయని, ఇంతే కదా అని వదిలేస్తే డ్రగ్స్ కు బానిస అవుతారని హెచ్చరించారు. విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ హరి చరణ్ మాట్లాడుతూ..మత్తు పదార్థాలకు బానిసలైన యువత కారణంగా వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2047 నాటికి డ్రగ్స్ ఫ్రీ భారత్ దిశగా అడుగులు వేద్దామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన చట్టాల రూపకల్పన, చర్యలు చేపట్టాలని కోరారు. ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. మన దేశం ఎదుర్కొంటున్న అనేక సామాజిక సమస్యల్లో మత్తు పదార్థాల వినియోగం అత్యంత ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వినియోగం, పర్యవసానాలపై ఓయూ అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.ఈ అంశంపై సమాజంలో విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ లా కళాశాల డీన్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు,ప్రిన్సిపల్ డాక్టర్ రాం ప్రసాద్,ఓయూ వీసీ ఓఎస్డీ ప్రొఫెసర్ జితెందర్ కుమార్ నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మౌలిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్

సూర్యాపేట టౌన్ : సూర్యాపేట పట్టణంలో మౌలిక సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాస్ సాయికుమార్ విమర్శించారు. శనివారం సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏడవ వార్డులో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు రోజురోజుకు పేరుకు పోతున్నాయి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. పట్టణంలోని ఉన్న భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఇవ్వాలన్నారు. రాజకీయాలకతీతంగా పట్టణ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. సూర్యాపేట పట్టణంలోని వన్ టౌన్ పరిధిలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే అర్హులైన పేదలకు పంచి పెట్టాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో రోడ్లను విచ్చలవిడిగా తవ్వారని వాటిపై వెంటనే సిసి రోడ్లు నిర్మించాలన్నారు. శాస్త్రీయ పద్ధతులలో వార్డుల విభజన జరిపి మున్సిపాలిటీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు సిపిఎం శాఖ కార్యదర్శి రాచూరి జానకి రాములు, సహాయ కార్యదర్శి దున్న ప్రమోద్, నాయకులు రాచూరి భవాని, గోపాల్ రావు, చౌగాని లక్ష్మయ్య, సోమ గాని బాలాజీ, కావలి శ్రీను, రాచూరి నర్సయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య సినిమా పోస్టర్ విడుదల

కోదాడ, ఆగస్టు30( వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఉన్న ఎమ్మెస్ కాలేజీలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చిత్ర దర్శకులు ఎం సేనాపతి ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య సినిమా ప్రచారంలో భాగంగా సహ నిర్మాతలను చేర్చుకోవడంలో భాగంగా, సినిమా వాల్ పోస్టల్ విడుదల కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ విద్యాసంస్థల అధిపతి పందిరి నాగిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, ప్రోగ్రెస్ జర్నలిస్టు అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, సహనిర్మాత అంకతిఅనసూయ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ప్రాణాలతో దాగుడుమూతలు ఆడుతున్న ప్రిన్సిపల్ కాంట్రాక్టర్

### కుళ్ళిన కూరగాయలు నాణ్యతలేని భోజనం పట్టించుకోని అధికారులు

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పిల్లల ఆరోగ్యానికి బాధ్యత ఎవరిది?



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 30హుస్నాబాద్ ప్రతినిధి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించలేని స్థితిలో పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు చోద్యం చూస్తున్నారు అయితే గత వారం రోజుల నుంచి మిషన్ భగీరథ వాటర్ రావడం లేదని విద్యార్థులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కనీస సమస్యను పరిష్కరించడం లేదు మూడు రోజులకు ఒకసారి నాలుగు రోజులకు ఒకసారి స్నానం చేస్తున్నారు మరి ఇలాగైతే విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితి ఏమిటి అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు అంతేకాకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం లేదు నీళ్ల చారు మరియు నీళ్ల పప్పు అయినా ఆహారం ఇచ్చి తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్నారు అయితే తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొంతమంది విలేకరులు అక్కడికి వెళ్లి ప్రిన్సిపల్ను సంప్రదించగా మొదట స్కూల్లో కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరిస్తామని తెలిపారు అయితే తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొంతమంది విలేకరులు వంటగదిని పరిశీలించగా అందులో కుళ్ళిపోయిన టమోటాలు మరియు ఖరాబైన సొరకాయలు దర్శనమిచ్చాయి అంతేకాకుండా విద్యార్థుల యొక్క టాయిలెట్స్ కూడా క్లీన్ గా లేవు ఇవన్నీ విలేకరులు అడగడంతో ప్రిన్సిపల్ విలేకరులు స్కూల్లోకి రాకూడదని ఫోటోలు తీయకూడదని దబాయించి విలేకరులను నిలబెట్టారు అయితే పిల్లల ప్రాణాలతో చెలగటం మారుతున్న ప్రిన్సిపల్ మరియు కూరగాయల కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు అంతేకాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇలాంటి భోజనం పెడితే ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయాందోళనకు గురవుతున్నారు మరి ఉపాధ్యాయులు వారి పిల్లలకు కూడా ఇలాంటి భోజనం పెడతారా అని ఇలాంటి కుళ్ళిపోయిన కూరగాయలను వంట చేస్తారా అని ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ ను అడగడం జరుగుతుంది మరి అంతేకాకుండా ఆరు బయట చదువులు కూడా మొదలుపెట్టారు పాఠశాల అంత విశాలంగా ఉన్నా కూడా ప్రభుత్వం పెద్ద అంతస్తు భవనాన్ని నిర్మించిన కూడా ఉపాధ్యాయులు కేవలం ఫోన్లు మాట్లాడుకోవడానికి ప్రశాంతంగా చెట్ల కింద కూర్చోవడానికి పిల్లలను తీసుకువచ్చి చదువుతున్నామనే పేరుతో బయట కూర్చోబెడుతున్నారు. మరి ఇలా కూర్చోబెట్టడం సమంజసమేనా అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు అయితే ఇదంతా జరిగిన సందర్భంలో స్పెషల్ ఆఫీసర్ రవీందర్ రెడ్డిని సంప్రదించగా ఎంపీ ఓ శోభను విచారణ పంపించడంతో అక్కడ కుళ్ళిపోయిన కూరగాయలు దర్శనం ఇచ్చాయి దాంతో ఎంపీవో శోభా కుళ్ళిపోయిన కూరగాయలు నిజమేనని మరియు విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని విచారణలో తెలపడం జరిగింది అంతేకాకుండా ఎంఈఓ కూడా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని గతంలో కూడా అన్ని హాస్టల్స్ కు తెలిపామని ప్రిన్సిపల్స్ కొంతమంది నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు మరి కుళ్లిపోయిన కూరగాయలతో విద్యార్థులకు భోజనం పెడుతున్న ప్రిన్సిపల్ పై మరియు కూరగాయల కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటారా తీసుకోరా అనే అనుమానం తల్లిదండ్రుల్లో ఒక అనుమానంగా మిగిలిపోతుంది. ఇకనైనా అధికారులు స్పందించి కోయడ మండలంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం నీటి సౌకర్యం కల్పించి నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల యొక్క వినతి

# అభివృద్ధి. సాధికారత కోసం అనేక చట్టాలు ఉన్నాయి.. చట్టాల గురించి పూర్తి అవగాహన ప్రతి మహిళకు అవసరం

## :- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో. మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ,ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ మెంబర్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ. సిబ్బంది, ఆశా కార్యకర్తలకుఆక్షన్ఎయిడ్ కమ్యూనిటీ ట్రైనర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా ఇంటర్ఫేస్ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలందరికి పని చేసే ప్రదేశాలలో రక్షణ కోసం. అభివృద్ధి. సాధికారత కోసం అనేక చట్టాలు ఉన్నాయని. చట్టాల గురించి పూర్తి అవగాహన ప్రతి మహిళకు అవసరం అని అన్నారు."పని ప్రదేశంలో మహిళలకుసు రక్షితమైన వాతావరణంకల్పించాలి"చట్టాలు ప్రజా ప్రయోజనార్థం ఉంటాయని వాటిని దుర్వినియోగం చేయరాదన్నారు. మహిళలందరికి పని ప్రదేశంలో సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని, మహిళలు, పిల్లలు,కార్మికులు ప్రజలందరి ప్రయోజనార్థమే ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయని అంతటి గొప్ప చట్టాలు మనకు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలే తప్ప దుర్వినియోగం చేయరాదని అన్నారు.ఆశా వర్కర్లు గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని,ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్య సేవలు పొందేలా చూడాలన్నారు. జిల్లాలలో ఆపరేషన్లు లేకుండా నార్మల్ డెలివరీలు అయ్యేలా చూడాలని ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నుండి మొదలు జిల్లా కేంద్ర ఆసుపత్రి వరకు అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా సంక్షేమాధికారి నర్సింహారావు మాట్లాడుతూ పని ప్రదేశంలో లైంగిక వేధింపులు లేకుండా చూడాలని ఇందుకోసం అంతర్గత మరియు స్థానిక కమిటీలు160 కి పైగా పూర్తి చేశామని.కమిటీల బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు. ఆక్షన్ఎయిడ్ అంతర్గత కమిటీ సభ్యురాలు, వందన మాట్లాడుతూ దేశవ్యాప్త ప్రచారోద్యమంలో భాగంగా ఆక్షన్ఎయిడ్ వంద మిలియన్ మహిళలకు ఈచట్టం పట్ల అవగాహన కల్పిస్తున్నదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటుగా అసంఘటిత రంగ మహిళా కార్మికుల సంక్షేమం, సాధికారత, అభివృద్ధి మరియు రక్షణను కాంక్షిస్తూ ఆక్షన్ఎయిడ్ పని చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీ ఎం ఎండ్ ఎచ్ ఓ డాక్టర్ మనోహర్.. డిప్యూటీ డీఎం ఎండ్ ఎచ్ ఓ యశోద.ఆశా కో ఆర్డినేటర్ వీణ. ఆక్షన్ఎయిడ్ కమ్యూనిటీ ట్రైనర్, సిడిపిఓ లు శైలజ, జ్యోస్నా, స్థానిక ఫిర్యాదుల కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ ప్రమీల, డీ ఎల్ ఎస్ ఏ అడ్వకేట్ రాజశేఖర్ ప్రసంగించగా ఆక్షన్ ఎయిడ్ ప్రతినిధులు రమేష్, భూమిక, మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటి సభ్యులు యశోద, హర్ష, సఖి సెంటర్ ప్రతినిధులు మరియు వివిధ శాఖల అంతర్గత కమిటీ సభ్యులు పిలుపు జనార్ధన్ సామాజిక సంఘాల నాయకులు ఇటుకల దేవేందర్, రమేష్ కోటి, అందే సాయి పాల్గొన్నారు.

## నంది గణేష్ యూత్ మహా అన్న సమారాధన కార్యక్రమం

### గణనాథుని అనుగ్రహం భక్తులందరిపై ఉండాలి



నాగార్జునసాగర్ ఆగస్టు 30 వాయిస్ టుడే ప్రతినిధి: పైలాన్ కాలనీ లో నంది యూత్ 20 వ గణేష్ పంచరాత్రుల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, శనివారం మహా అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య, సాగర్ ప్రాజెక్టు ఎస్ పిఎఫ్ ఆర్ఐ శ్రీనివాసరావు,జెన్కో ఆర్ఐ ప్రతాప్ నాయుడు,పాల్గొన్నారు,అనంతరం మండపంలో ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకుని స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా నంది గణేష్ యూత్ కమిటీ సభ్యులు సాలువతో ఘనంగా సన్మానించారు అనంతరం అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ మాట్లాడుతూ.. గణేష్ ఊరేగింపు నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచనలు చేశారు,ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నంది గణేష్ యూత్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా గణేష్ పంచరాత్రులు ఏర్పాటు చేస్తున్నామన్నారు,గణేశుని అనుగ్రహం స్వామివారి ప్రసాదం, స్వీకరించిన వారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు,అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొన్న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.అన్న సమారాధన కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీకొండ వేణు,నంది గణేష్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు,అనిల్ కోసిక,అనుప్ రెడ్డి, పెనుగొండ శ్రీనివాస్,శ్యాం,శివ,రెహాన్ పాల్గొన్నారు.



## సిఐఆర్జి శిక్షణ పొందిన పశువైద్యాధికారులతో కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 30: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సిఐఆర్జి మక్దూం లో శిక్షణ పొందిన పశువైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మత్తుర సమీపంలో సిఐఆర్జి మక్దూం లో మేకల పెంపకం, మేకపాలు వాటి ఉత్పత్తుల తయారీపై శిక్షణ పొందిన ముగ్గురు పశువైద్యాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో శాస్త్రీయ పద్ధతిలో మేకల పెంపకం, స్థానిక మేక జాతుల అభివృద్ధి, కృత్రిమ గర్భధారణ, మెరుగైన విత్తనపు పోతుల లభ్యత, పశుగ్రాస రకాలు దాణా మిశ్రమ పదార్థాల లభ్యత, సమయానుకూల ఆరోగ్య పరిరక్షణ చర్యలు వంటి అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మేకల పెంపకందారులకు అవగాహన కల్పించడం, షెడ్డు నిర్వహణ, పశుగ్రాస ఉత్పత్తి, అధిక మాంసకృతులు కలిగిన ఆహారం అందించడం, స్థానిక మేకల జాతుల జన్యు అభివృద్ధి వంటి అంశాలను పైలెట్ ప్రాజెక్టుగా ఒక గ్రామం నుంచి ఇద్దరు ఔత్సాహిక పశుపోషక రైతుల ద్వారా అమలు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసి తదుపరి సమావేశానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. ఆనందరావు (ప్రాథమిక పశువైద్య కేంద్రం, రామవరం), డాక్టర్ సిహెచ్. బాలకృష్ణ (ప్రాథమిక పశువైద్య కేంద్రం, సారపాక), డాక్టర్ వి. సంతోష్ (ప్రాథమిక పశు వైద్య కేంద్రం, చంద్రుగొండ) పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్

### క్షమాపణ చెప్పాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ నిరసన, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధంకు యత్నం, అడ్డుకున్న పోలీసులు



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 30 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలుపుతూ మరియు ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ.. ఒక్క పేద తల్లి కుమారుడు 11 ఏండ్లుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక మోదీ మాతృమూర్తి గారిపై దూషణలు చేయడం సిగ్గుచేటు – బత్తుల శంకర్ బాబు ఆరోపించారు

ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి మాతృమూర్తి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టగా, బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధంకు యత్నం చేయగా, పోలీసులు అడ్డుకున్నారు. కాసేపు పోలీసులకు బీజేపీ నాయకులకు మధ్య తోపులాట జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో ఓటర్ అధికార్ యాత్రలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి మాతృమూర్తి గారిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాహుల్ గాంధీ సమక్షంలో దూషణలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ దేశంలో 11 ఏండ్లుగా ఒక్క నిరుపేద తల్లి కుమారుడు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక గౌ. మోదీ తల్లిని దూషణలు చేయడం వారి అహంకారానికి, పరాకాష్టకు నిదర్శనమని అన్నారు. రాజకీయంలో విమర్శ, ప్రతి విమర్శ ఉండాలి తప్ప ఈ రకంగా చనిపోయిన తల్లిని దూషణలు చేయడం ఘోరమైన విషయమని చెప్పారు. రాజ్యాంగానికి విరుద్ధంగా దేశ అత్యున్నత స్థాయిలో ఉన్న భారత ప్రధానమంత్రి మోదీ ని అమర్యాదగా మాట్లాడి, వారి తల్లిని కించపరిచే విధంగా మాట్లాడటం సబబు కాదని హెచ్చరించారు. ఓటు చోరీ పేరుతో దేశ వ్యాప్తంగా ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగి మీరు గెలిచారా అని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ గారు మచ్చలేని వ్యక్తిత్వం, నిజాయితీగా దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తుంటే. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎక్కడ పాలుపోకా ఓట్ చోరీ అని యాత్రలు చేస్తుందని ఎద్దేవా చేశారు. భారత రాజ్యాంగానికి లోబడి ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేసి దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి బ్రహ్మరథం పడుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులకు మింగుడు పడటం లేదన్నారు. వెంటనే రాహుల్ గాంధీ గారు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి క్షమాపణ చెప్పాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ డిమాండ్ చేస్తూ, హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కర్ణకంటి నరేష్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు బొప్పి శెట్టి సాయిరాం, వడ్డెపల్లి లక్ష్మయ్య, అక్కన్నపేట మండల కార్యదర్శి బానోతు అనిల్ నాయక్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు రైనా నాయక్, బీజేపీ సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, తోట సమ్మయ్య, కురిమెల్ల శ్రీనివాస్, వరియోగుల అనంతస్వామి, అశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, లకవత్ శారద, బీజేపీ నాయకులు విశ్వనాథుల యాదగిరి, బీసా శ్రీకాంత్, రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ఆరోగ్యశాఖ అధికారులు జాగ్రత్తలు వహించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి సీజనల్ వ్యాధులు సంభవించకుండా ఉండడానికి యాదాద్రి భువనగిరి జిల్లా లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జ్వర సర్వేలు నిర్వహించడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 424 గ్రామాలలోమెడికల్ క్యాంపు, జ్వర సర్వేలు నిర్వహించడం జరిగిందని, మొత్తం 70 614 ఇండ్లను సర్వే చేయగా 80,904 మందికి డాక్టర్ లు పరీక్షలు చేయడం జరిగిందని, అందులో 3766 వివిధ రకాల టెస్ట్ లు చేయా గా 1697 మందికి వైరల్ జ్వరం వచ్చినట్టు నిర్ధారణ జరిగింది. అందులో 1,518 మంది జ్వరము నుండి రికవరీ అవ్వడం జరిగిందని అన్నారు. మిగతా వాళ్ళు కూడా కోలు కుంటున్నారని తెలిపారు.



## ప్రధాన రహదారిపై గిరిజన నాయకుల రాస్తారోకో

### బంజారా గిరిజన జాతరకు చరిత్ర ఉందని తమకు జోలికి రావద్దని హెచ్చరించిన గిరిజన నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 30 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాన రహదారిపై బైటాయించి గిరిజనులు రాస్తారోకో చేపట్టారు. ఎస్టీ జాబితా నుండి బంజారా, లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటీషన్ వేసిన కాంగ్రెస్ నాయకులు తెల్లం వెంకట్రావు, సోయం బాపురావుల వైఖరి పై ఆందోళన వ్యక్తం చేశారు. వారి ఫోటోలతో కూడిన ఫ్లెక్సీని చెప్పులతో కొట్టారు. భారత దేశ స్వతంత్రం కోసం మొదట పోరాటం చేసింది బంజారాలు అని గిరిజన నాయకులు తెలిపారు. దేశాన్ని పాలించిన చరిత్ర బంజారాలకు ఉందని వెల్లడించారు. 1947లో దేశానికి స్వతంత్రం వచ్చిన సమయంలో 32 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చి, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చలేదన్నారు. బంజారాల పోరాటాల ఫలితంగా 1976 లో ఎస్టీ జాబితాలో బంజారాలను చేర్చడం జరిగిందన్నారు. బంజారాలు కూడా గుట్టలో, అడవుల్లో జీవనం కొనసాగిస్తారనే విషయాన్ని కోయ జాతికి చెందిన సోయం బాపూరావు, తెల్లం వెంకట్రావులు గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన వీరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రమశిక్షణ చర్యలు తీసుకొని పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. పార్టీలకతీతంగా బంజారాల, లంబాడీల హక్కుల కోసం గిరిజనులందరూ ఏకతాటిపైకి రావాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో గిరిజన నాయకులు మాలోతు బీలు నాయక్, భూక్య శ్రీనివాస్, లక్ష్మణ్ నాయక్, లావుడియా కిసాన్ నాయక్, కైల్ నాయక్, రాములు నాయక్, గూగులోతు తిరుపతి నాయక్, సరోజన, భీఖ్య నాయక్, ధరావత్ మోహన్ నాయక్, అనిల్ నాయక్, రేనా నాయక్, జవహర్ నాయక్, కృష్ణా నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ రమేష్ పై చేసిన తప్పుడు అట్రాసిటీ కేసు పిర్యాదును విచారణ జరపాలి

### డిఎస్పీ రఘు చందర్‌ను కోరిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ

జగిత్యాల వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.ఆగస్టు 30: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ పెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) యూనియన్ జగిత్యాల జిల్లా సభ్యుడు కుర్మ రమేష్ పై ఇటీవల రవాణా శాఖ ఉద్యోగి ఇచ్చిన తప్పుడు,ఉద్దేశ పూర్వక ఎస్సి/ఎస్టీ అట్రాసిటీ కేసు ఫిర్యాదుపై విచారణ జర్పించవలసిందిగా కోరుతూ శనివారం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో సభ్యులు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ను వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ............ జిల్లా ఫెడరేషన్ తరపున ఇచ్చిన వినతి పత్రం మేరకు కేసుపై నిస్పక్షపాత విచారణ జరిపి తగు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ వెంట టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ద్యావర సంజీవరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు తోపాటు ఫెడరేషన్ సభ్యులు ఉన్నారు.



## బీసీ టాక్ ఆధ్వర్యంలో "సోయి" బీసీ ఉద్యమ సాహిత్యం పుస్తకావిష్కరణ

హన్మకొండ ( వాయిస్ టుడే) ఆగష్టు 30 : కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్ (బీసీ టాక్) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు శనివారం డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ రచించిన " సోయి బీసీ ఉద్యమ సాహిత్యం " అనే పుస్తకావిష్కరణ బీసీ టాక్ సభ్యుల సమక్షంలో జరిగింది.ఈ సందర్బంగా పుస్తక రచయిత డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 1990ల మండల్ ఉద్యమం తర్వాత మళ్ళీ ఇప్పుడు బీసీ ఉద్యమం జరుగుతున్నది మండల్ 2 అని..బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతో పాటు రాజ్యాధికార దిశగా సాగాలని జ్ఞానాన్ని ప్రబోధించే పుస్తకమే ఈ "సోయి "అని వివరించాడు. ఈ కార్యక్రమంలో బీసీ టాక్ బాధ్యులు డాక్టర్ గడ్డం కృష్ణయ్య,డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్, డాక్టర్ బ్రహ్మయ్య, సతీష్ గౌడ్, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ నాగయ్య, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ కృష్ణ, సుమంత్,డాక్టర్ మహేందర్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్యామ్ సుందరాచారి, డాక్టర్ గోపి, డాక్టర్ మోహన్, డాక్టర్ మహేందర్, డాక్టర్ వి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ పొందిన పోలీసులను అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 30: పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి ఈ రోజు పదవీ విరమణ పొందిన ముగ్గురు ఎస్ఐలు,ఇద్దరు ఏఎస్సైలు ఒక హెడ్ కానిస్టేబుల్ ను శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజా హేమచంద్రాపురం లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు.కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఖాజా మక్సూద్ అలీ ఖాన్, అశ్వాపురం స్టేషన్ నందు ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కొత్తా నాగేశ్వరరావు,లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న మందపల్లి ప్రసాద్ రావు,జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ కుక్కమళ్ళ కోటేశ్వరరావు,ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న చిన్నధనపాల్ రవి, ములకలపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు కన్నిడి వెంకటేశ్వర్లు ఈ రోజు పదవీ విరమణ పొందడం జరిగింది.పదవీ విరమణ పొందిన ఈ ఆరుగురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీ తో పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.సుమారు 40 ఏళ్ల పైన పోలీస్ శాఖలో




పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్పూర్తిగా తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఆరుగురు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,ఏఓ మంజ్యా నాయక్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణా రెడ్డి,ఎంటిఓ సుధాకర్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.




## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

నాగార్జునసాగర్ ఆగస్టు 30 వాయిస్ టుడే ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని మండల విద్యాశాఖ అధికారులు అన్నారు,శనివారం నాగార్జునసాగర్ హిల్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న సాదు రవీందర్ పదవి విరమణ పొందారు,ఈ సందర్భంగా పదవి విరమణ కార్యక్రమం నాగార్జునసాగర్ లో ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి పెద్దవూర మండల విద్యాశాఖ అధికారి రాములు,తిరుమలగిరి సాగర్ మండల అధికారి శ్రీను,పాల్గొన్నారు,అనంతరం పదవి విరమణ పొందిన రవీందర్ కుమార్ ను శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు,ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన రవీందర్ సేవలను కొనియాడారు,అనంతరం ఎంఈఓ మండల మాట్లాడుతూ గత 35 సవంత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధినిర్వహణలో అంకితభావంతో పని చేసి పదవీ విరమణ చెయ్యడం గొప్ప విషయమన్నారు.రవీందర్ జీవితంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ఉపాధ్యాయ వృత్తి చేపట్టి అనేక మంది విద్యార్థిని విద్యార్థులను తనదైన శైలిలో విద్యనందించి వారి సేవలు పాఠశాలకు అనేకం ఉన్నాయని,పదవి విరమణ తర్వాత ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు అనసూర్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు, దాసరి రాజశేఖర్, ఆదర్శ ఉన్నత పాఠశాల మోడల్ (హై స్కూల్) ప్రధాన ఉపాధ్యాయులు శేషు,నందికొండ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మంజుల రామదాసు, కళాశాల సిబ్బంది తదితరులు నటిస్తున్నారు.

## సమాచార హక్కు కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సీనియర్ జర్నలిస్ట్ గట్టయ్య



మహబూబాబాద్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 30: రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ పి వి శ్రీనివాస్ అధికార పర్యటన నిమిత్తం శనివారం మహబూబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం కు రాగ మహబూబాద్ జిల్లా సీనియర్ పాత్రికేయులు యం గట్టయ్య ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలపడం జరిగినది.

## గణేష్ నిమార్జనంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించండి

**గణేష్ కమిటీ సబ్యులకు తగు సూచనలు చేసిన ఎస్సై పి.రాజు**



దంతాలపల్లి, ఆగస్టు30(వాయిస్ టుడే): దంతాలపల్లి మండలంలోని వివిధా గ్రామాలలో గణేష్ విగ్రహాలు పెట్టిన గణేష్ ఉత్సవ కమిటీ సబ్యులతో శనివారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్లో నిమార్జనం రోజు తీస్కోవాల్సిన జాగ్రత్తలు మరియు సూచనల గురించి తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై సౌండ్ స్పీకర్స్, డీజే బాక్సలు పెట్టరాధాని,విధుల్లో గణేష్ ను తిప్పుతున్న సమయంలో కరెంట్ తీగలు జాగ్రత్తగా చూసుకోవాలని మరియు నిమార్జన సమయంలో చెరువుల దగ్గరలో జాగ్రత్తగా నిమార్జనం కార్యక్రమంలో చాలా జాగ్రత్తగా ఉండాలని జాగ్రత్తల గురించి వివరించినారు.ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల తహశీల్దార్ సునీల్ రెడ్డి,ఎంపిడిఓ శ్రీమతి విజయ , ఎలెక్ట్రికల్ ఎఇ ప్రవీణ్ కుమార్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంధి పాల్గొన్నారు.

## ఆర్టీసీబస్సులో పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగింత




తొర్రూరు, ఆగస్ట్ 30 వాయిస్ టుడే : ఆర్టీసీబస్సులో ప్రయాణిస్తూ అనుకోకుండా వస్తువులు ఉన్న తన బ్యాగును మరిచిపోయి బస్సు దిగిపోయిన ప్రయాణికురాలి బ్యాగును తిరిగి ఆమెకు అప్పగించిన సంఘటన శనివారం ఉప్పల్ బస్టాప్ లో చోటుచేసుకుంది. తొర్రూర్ ఆర్టిసి కంట్రోలర్ ధర్మారపు దర్గయ్య తెలిపిన వివరాల ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. తొర్రూరు ఆర్టీసీ బస్సు డిపోకు చెందిన బస్సులో ఒక ప్రయాణికురాలు శనివారం జగద్గిరిగుట్టకు వెళుతున్న క్రమంలో బస్సు దిగే హడావుడిలో ఆర్టీసీ బస్సులో తన బ్యాగు మర్చిపోయి హడావుడిగా దిగిపోయింది. కొద్దిసేపటి తర్వాత తన బ్యాగును, అందులో ఉన్న సెల్ ఫోను, కొంత నగదు బస్సులో పోగొట్టుకున్నట్లు గుర్తించిన మహిళ వెంటనే ఉప్పల్ రింగ్ రోడ్ లోని ఆర్టీసీ బస్ స్టాప్ వద్దకు చేరుకొని బస్సులో తన బ్యాగులు మర్చిపోయిన విషయాన్ని బస్ స్టాప్ లో డ్యూటీ లో ఉన్న ఆర్టీసీ కంట్రోలర్ ధర్మారపు దర్గయ్యకు వివరించింది. వెంటనే స్పందించిన కంట్రోలర్ దర్గయ్య తమ డిపోకు చెందిన బస్సు డ్రైవర్, కండక్టర్లకు ఫోన్ చేసి ఆ బస్సులో మహిళ ప్రయాణికురాలు మర్చిపోయిన బ్యాగును, సెల్ ఫోనును తెప్పించి ఆ ప్రయాణికురాలికి అందజేశారు. తాను మర్చిపోయిన బ్యాగును వెంటనే స్పందించి తనకు గట్టిగా చేసిన ఆర్టీసీ కంట్రోల్ జరగకు ఆ మహిళా ప్రయాణికురాలు కృతజ్ఞతలు తెలిపారు.



## బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

తొర్రూరు, ఆగస్ట్ 30 వాయిస్ టుడే : బీహార్ యాత్రలో ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం తొర్రూరు పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం సందర్భంగా పోలీసులకు బీజేపీ శ్రేణులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది.ఈసందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ వరుస ఓటములతో తీవ్ర ప్రస్టేషన్ లో ఉండి పరుష పదజాలాన్ని వాడుతూ సంస్కార హీనంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు.ఓటు ఛోరీ అంటూ బీహార్ లో చేపట్టిన యాత్ర కు ప్రజల నుంచి ఏలాంటి స్పందన లేకపోవడంతో ప్రధాని నరేంద్ర మోడీ పై వ్యక్తిగత జీవితం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని, అతని అపరిపక్వ కు నిదర్శనం అని,రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కి అధికారం కలగానే మిగిలిపోతుంది అని ఎద్దేవా చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు గడల శేఖర్, రాపాక ప్రశాంత్,నడిగడ్డ సందీప్,జలగం రవి,ఛలపతి రాజ్,విజయ్ కుమార్,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,జగదీష్,తేజస్,సాకేత్, సతీష్,ప్రణీత్,హరీష్, తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

తొర్రూరు, ఆగస్ట్ 30 వాయిస్ టుడే : తొర్రూరు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని డిస్టిక్ చీఫ్ సెక్రటరీ లయన్ మార్గం ప్రభాకర్ అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి హన్మకొండలోని భీమారంలో ఉన్న లార్డ్స్ వృద్ధాశ్రమలొ గల 40 మంది వృద్ధులకు ఒక రోజు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తొర్రూరు లయన్స్ క్లబ్ నిర్వాహకులు అవసరార్థులు ఎక్కడ ఉన్న అక్కడికి వచ్చి సేవ చేయడం అభినందనీయమని తెలిపారు. లైన్స్ క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు చేతనందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాకతీయ రీజియన్ 3 ఆర్సి దుస్స శివ శంకర్, తొర్రూరు లయన్స్ క్లబ్ కార్యదర్శి ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ కోశాధికారి వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఉంటాం

### అభాగ్యులకు ఆపన్న హస్తం అందిస్తాం

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, వాయిస్ టుడే: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 29 వ డివిజన్ వరంగల్ రామన్నపేట లోని రఘునాథ్ కాలనీకి చెందిన సూరి హైమావతి దంపతుల ఇల్లు శుక్రవారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోగా శనివారం స్థానిక నాయకులతో కలిసి ఘటనాస్థలిని పరిశీలించి బాధిత కుటుంబాన్ని వినయ్ భాస్కర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సూరి హైమావతి దంపతుల ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది ఈ దురఘటన బాధాకరం అని విచారం వ్యక్తంచేశారు. సూరి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. 10 వేల రూపాయల తక్షణ సాయాన్ని అందించారు. సూరి పొట్టకూటి కోసం చేసుకునే చిరు వ్యాపార సామాగ్రి, నిత్య అవసర వస్తువులు, ఇంట్లోని సామాగ్రి పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణం కోసం దాచుకున్న నగదు కాలిపోయి ఆ కుటుంబం వీధిన పడిందని వారికి అండగా ఉంటామని అన్నారు. స్థానిక మేయర్ డివిజన్ లో అగ్ని ప్రమాదం జరిగిన స్పందించకపోవడం, స్థానిక ఎమ్మెల్యే బాధితులను కలవకపోవడం వారి బాధ్యతరాహిత్యం అని విమర్శించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు రూ 2 లక్షల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ తో మాట్లాడారు బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సూరి కుటుంబానికి అధైర్యపడవద్దని అండగా ఉంటామని వినయ్ భాస్కర్ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్, నాయకులు షఫీ, రాము, శేఖర్, జగన్, రమేష్, క్రాంతి, చందు, రాజు, రెహమాన్, జావీద్, సారంగం, సమ్మయ్య, చందర్, నాగమణి, తైసిన్, ప్రసాద్, రాజేష్ , అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరో అన్న మాటలను రాహుల్ గాంధీకి ఆపాదిస్తారా

**బిహార్ ఎన్నికలలో లబ్ది పొందడం కోసమే బీజేపీ చీప్ పాలిటిక్స్**

**రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేయడంపై సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపాటు**



కరీంనగర్,ఆగస్టు 30(వాయిస్ టుడే): కరీంనగర్ బిజెపి నేతలపై సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి దాన్ని బిజెపి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని మండిపడ్డారు.కరీంనగర్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ దగ్ధం చేయటం పైన ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. బీహార్ లోని పాట్నాలో రాహుల్ గాంధీ అధికార ఓటు యాత్రలో ఎవరో కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాహుల్ గాంధీ చేసినట్లు ఎలా ఆపాదిస్తారని ఆయన ప్రశ్నించారు. బీహార్ ఎన్నికల్లో లబ్ది పొందడం కోసమే సెంటిమెంటుని రగిల్చి ప్రజల్లో సానుభూతి పొందాలని,మోడీ తల్లి పేరు వాడుకుంటున్నారని ఆయన అన్నారు.బీహార్లో మోడీ తల్లిపై కామెంట్ చేసిన వారిపై కేసు కూడా నమోదు అయ్యిందని ఈ విషయం తెలిసి కూడా కరీంనగర్లో బీజేపీ రాద్ధాంతం చేయటం దారుణమన్నారు.మోదీ తల్లిని బీజేపీ నే అవమానిస్తోందని,దేశ వ్యాప్తంగా ప్రజలకు తెలియజెప్పి బీజేపినే చులకన అవుతోందని అన్నారు.

## సామాజిక సేవలో శివగణేష్ పుట్టినరోజు వేడుకలు

**అభాగ్యులతో కలిసి జన్మదినోత్సవం**



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 30 : నగరంలోని రంగశాయిపేటకు చెందిన రావుల నరేష్ లావణ్య దంపతుల కుమారుడు శివగణేష్ ఆర్భాటాలతో కాకుండా సామజిక సేవ లో జన్మదినం వేడుకలు జరుపుకున్నాడు.ఈ సందర్భంగా శుక్రవారం నగరంలోని రోడ్డు ప్రక్కన ఉన్న నిరాశ్రయులకు ఆహార ప్యాకెట్లు అందించారు. మహంకాళీ, భవానీ శంకర ఆలయం, రామాలయాలను దర్శించుకున్నారు. గణనాదున్ని సన్నిదిలో ప్రత్యేక పూజలు చేసి దీవెనలు పొందారు. బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాలలో తోటి స్నేహితులతో కలిసి జన్మదినవేడుకలు జర పుకున్నాడు. బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాల డైరెక్టర్ నడివెళ్ళి వెంకటేశ్వర్ రావు, ప్రిన్సిపల్ సునీత శర్మ ఉపాద్యాయులు, స్నేహితులు శివగణేష్ కు ఈ సందర్భంగా తమ శుభాకాంక్షలు తెలిపారు. అనాదలకు, నిరాశ్రయులకు సేవ చేయటం సంతృప్తిని ఇచ్చిందని శివ గణేష్ తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్, అబ్దుల్ కలాం లను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవ చేస్తా అని శివ గణేష్ ఈ సందర్భంగా తెలిపారు. బాల్యంలోనే సామాజిక సేవ పై మక్కువ చూపుతుండటం పట్ల శివగణేష్ ను పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా నానమ్మ రావుల కళాబాయిశివాజీ, అమ్మమ్మ తాతయ్య ఆన్కార్ లక్ష్మీబాయి రాజన్న, పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు శివగణేష్ కు ఆశీస్సులు అందించారు. సోదరుడు శివసాయి, స్నేహితులు సాద్. ప్రజ్వల్ తదితరులు శుభాకాంక్షలు అందించారు.

# వయోవృద్ధుల పోషణకు ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలును పర్యవేక్షించాలి

**వృద్ధులకు,తల్లిదండ్రులకు న్యాయం చేయాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




కరీంనగర్,ఆగస్టు 30(వాయిస్ టుడే): వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అనుసరించి ట్రిబ్యునల్ ఇస్తున్న ఉత్తర్వులను పాటిస్తున్నది లేనిది పర్యవేక్షించాలని, తద్వారా వృద్ధులు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. వయోవృద్ధులు, తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం 2007 అమలు తీరు, ట్రిబ్యునల్ ఉత్తర్వులు, అమలుపై వృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రుల బాగోగులు చూడడం లేదని, శారీరకంగా,మానసికంగా హింసిస్తున్నారని బలవంతంగా ఆస్తి పత్రాలపై సంతకాలు చేయించుకుంటున్నారని రెవెన్యూ డివిజనల్ అధికారి ట్రిబ్యునల్ కు చాలా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు.వాదోపవాదాల తర్వాత వయోవృద్ధులు,తల్లిదండ్రుల సంక్షేమానికి మెయింటెనెన్స్ సొమ్ము ఇవ్వాల్సిందిగా ట్రిబ్యునల్ ఉత్తర్వులు వెలువరిస్తుందని తెలిపారు.అయితే ఈ తీర్పులను ఒకటీ రెండు నెలలు అమలు చేసి తరువాత బేఖాతరు చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. అందువల్ల తల్లిదండ్రులు వయోవృద్ధులు కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని తెలిపారు.వృద్ధుల ఇబ్బందులు తొలగించేందుకు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం, రెవిన్యూ, పోలీస్, సఖి కేంద్రాల నుంచి ఒక్కో అధికారి బృందంగా ఏర్పడి ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులు సక్రమంగా అమలు జరుగుతున్నది లేనిది క్షేత్రస్థాయిలో విచారించాలని అన్నారు. ఫిర్యాదు చేసిన వయోవృద్ధుల యోగక్షేమాలను ఈ బృందం పర్యవేక్షించి నివేదిక సమర్పించాలని అన్నారు. తద్వారా ఈ చట్టం పటిష్టంగా అమలు జరిగే అవకాశం ఉందని అన్నారు. అంతిమంగా అధికారులు వయోవృద్ధులకు న్యాయం చేయాలని తెలిపారు. అదేవిధంగా వయోవృద్ధుల కేసులకు సంబంధించి ఆర్డీఓ ఆధ్వర్యంలోని ట్రిబ్యునల్ లో ప్రతి శనివారం నిర్వహించే విచారణ సమయంలో ఒక పోలీస్ అధికారికి విధులు కేటాయించాలని సీపీకి సూచించారు. ట్రిబ్యునల్ జారీచేసిన విధంగా మెయింటెనెన్స్ సొమ్మును తల్లిదండ్రులకు ఇవ్వాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఈ ఆదేశాలపై వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపి గౌస్ ఆలం, రెవెన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్,రమేష్ బాబు,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి,అడిషనల్ డీసీపీ వెంకటేశ్వర్, డీసీహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్,అడిషనల్ డిఆర్డిఓ రవి కిరణ్ పాల్గొన్నారు.

## భక్తుల మనోభావాలు కాపాడాలి

**- ఆలయ పవిత్రతను దెబ్బతీస్తే సహించం**
**- ఆలయంలో చెప్పులు వేసుకొని పనిచేయడం పై మండిపాటు**
**- విశ్వహింద పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు**



వేములవాడ, ఆగస్టు 30, (వాయిస్ టుడే) : దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పేరుతో ఆలయ పవిత్రతను దెబ్బతిస్తే తాము సహించబోమని విశ్వ హిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు హెచ్చరించారు. భీమేశ్వర ఆలయంలో జరుగుతున్న పనులు భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. అన్యమతస్తులను పనులకు పెట్టుకోవడం, వారు చెప్పులు వేసుకుని ఆలయ పరిసరాల్లో పనిచేయడం పై మండిపడ్డారు.ఈ వ్యవహారంపై వెంటనే సమగ్ర విచారణ జరిపి, ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు కాంట్రాక్టర్‌ను వెంటనే బ్లాక్‌లిస్టులో పెట్టాలని, లేకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 30: మండలంలోని తడగొండ గ్రామానికి చెందిన బోయినపల్లి జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థి కట్ట కరుణాకర్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా. వారి పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఏడువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో జడ్పీ హెచ్ ఎస్ పూర్వ విద్యార్థులు అతికం రాజశేఖర్ ,కట్ట నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితాపై పార్టీలతో సమావేశం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 30 : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో శనివారం బోయినపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ భీమా జయ శిల కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు . రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ కోసం వార్డుల వారీగా ఓటర్ల ప్రకారం గా పోలింగ్ స్టేషన్ల వివరముల జాబితాలపై అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రచురించిన జాబితా అభ్యంతరములు స్వీకరణ ఓటర్ లిస్టులో మార్పులు చేర్పులు యధావిధిగా ఉన్నట్టు గుర్తించామని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి అన్ని పార్టీలకు చెందిన మండల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన బి జె పి నాయకులు

జమ్మికుంట ఆగస్టు 30 (వాయిస్ టుడే): శుక్రవారం రోజు బీహార్ లో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పైన అసభ్యకర వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా శనివారం రోజు జమ్మికుంట గాంధీ చౌరస్తా లో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యం లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు, ఈసందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ ప్రతిపక్ష నేతగా ఉండి, బీహార్ లో దొంగ ఓట్లు అంటూ ఓ దొంగ యాత్ర చేపడుతున్నారని, ఆ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ఒక సభలో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి స్వర్గీయ హీరాబెన్ పై అసభ్యకర, అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలు దేశ మాతృమూర్తులందరిని భాదించాయని, వెంటనే రాహుల్ గాంధీ ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దేశంలోని మహిళలకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, పదకొండు సంవత్సరాల మోడీ సుపరిపాలన చూస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, మోడీ ప్రభుత్వం పై చిన్న తప్పును చూపలేని అయోమయంలో రాహుల్ గాంధీ దేశంపై, మోడీ తల్లి పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయం చేయడం రాకపోతే, రాహుల్ గాంధీ ఇప్పటికైనా వారసత్వ రాజకీయాల నుంచి తప్పుకొని యువతకు అవకాశాలు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాజేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, పల్లపు రవి, బచ్చు శివన్న, ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, గిరవేన విజేందర్, పత్తి జనార్ధన్ రెడ్డి, బూరుగుపల్లి రాము, ఆకుల పోచయ్య, శ్రీవర్తి అఖిల్, కొమ్ము అశోక్, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల పిఆర్ సి మరియు పెండింగ్ డీఏలు, బకాయిలు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## DTF డిమాండ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 30: డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) బోయిన్పల్లి మండల శాఖ సర్వసభ్య సమావేశము జడ్.పి.హెచ్.ఎస్ వెంకట్రావుపల్లిలో DTF జిల్లా కౌన్సిలర్, సీనియర్ బాధ్యులు ఏ. ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న డి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మరియు పూర్వ జిల్లా అధ్యక్షులు ఏ. రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.తిరుపతి లు మాట్లాడుతూ పి ఆర్ సి మరియు పెండింగ్ డీఏలు, పెండింగ్ బకాయిలు వంటి ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ము పిఆర్సి నివేదికను తెప్పించుకొని, వెంటనే అమలు పరచాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను విడుదల చేయాలని, చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలని, ఏకీకృత సర్వీసు నిబంధనలను రూపొందించాలని, అన్నిచోట్లా రెగ్యులర్ ఎంఈవోలు, డిఇఓ లను నియమించాలని, తదితర అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏ. రాజేశ్వరరావు ఎన్నికల అధికారిగా, వి.తిరుపతి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించగా, 2025-26 సంవత్సరానికి గాను డి టి ఎఫ్ బోయిన్పల్లి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


అధ్యక్షులు


ప్రధాన కార్యదరి

**DTF బోయిన్పల్లి మండల శాఖ నూతన కార్యవర్గము:**

అధ్యక్షులు: A. ప్రతాపరెడ్డి,
ఉపాధ్యక్షులు: 1.K. నరేందర్ రావు, 2.N. శోభారాణి
3.D. రఘు చారి
ప్రధాన కార్యదర్శి: కే తిరుపతి,
కార్యదర్శులు: 1.G. రాజశేఖర్, 2.B. సుమలత
3. S. సంపత్ కుమార్,
ఆడిట్ కమిటీ కన్వీనర్: G. నరసయ్య,
ఆడిట్ కమిటీ సభ్యులు: 1.A. మల్లయ్య, శ్రీనివాస్,
జిల్లా కౌన్సిలర్లు:
1.%+%. జీవన్ రెడ్డి,
2.%ఖ%. రవీందర్ రెడ్డి,
3.%దీ%. శ్రీనివాస్,
4.%=%. శ్రీనివాస్ రెడ్డి,
5.%వీ%. పర్శ రాములు

ఎన్నికల అధికారి గా A. రాజేశ్వరరావు,రాష్ట్ర కౌన్సిలర్ నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా వంగ తిరుపతి ఉన్నట్లు తెలిపారు



## ప్రధాని మోదీ మాతృమూర్తిపై అసభ్యకర భాష దూషణలు కాంగ్రెస్ కుసంస్కారానికి నిదర్శనం

**రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి**

**బిజెపి మండల శాఖ**

కరీంనగర్ రూరల్,ఆగస్టు 30(వాయిస్ టుడే): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ లో పాల్గొన్న సభా వేదికపై నుంచి ప్రధాని మోదీ మాతృమూర్తిని దూషిస్తూ,అసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ కుసంస్కారానికి నిదర్శనమని బీజేపీ కొత్తపల్లి రూరల్ మండల అధ్యక్షులు కుంట తిరుపతి అన్నారు.ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ వ్యాఖ్యలను నిరసిస్తూ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుంట తిరుపతి మాట్లాడుతూ ప్రధాని మోదీ తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు, దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికిచేరుకుందన్నారు. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు.మోడీ తల్లిపై రాహుల్ గాంధీ బీహార్లో నిర్వహించిన సభా వేదికగా దూషణలు చేసినందున ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మోడీ తల్లి పేదరికంలో నుంచి వచ్చిన విలువలు నేర్పారని,అందువల్లే మోదీ ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు.ఒక పేద తల్లి కుమారుడు11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతుందన్నారు. మోడీ తల్లిని దూషిస్తూ కాంగ్రెస్ నేత చేసిన అసభ్యకర భాషను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో కడార్ల రతన్ కుమార్, కోమటిరెడ్డి అంజన్ కుమార్, సామినేని కనకరాజు, జిందం సుకుమార్, సోమినేని కరుణాకర్,బోనాల నరేష్, బైరెడ్డి వంశీ ఇల్లెందుల ఆనంద్, కట్ల శ్రీనివాస్, బోయిన మహేష్, మెరుగు మల్లేశం,రాచకొండ అనిల్, విలాసగరం రామచంద్రం,,మల్లం నాగరాజు, బోనాల అంజన్న,బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు




## అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ఉద్యోగ విరమణ పొందిన సిడిపిఓకు సన్మానం**

కరీంనగర్, ఆగస్టు 30(వాయిస్ టుడే): ప్రభుత్వ రంగంలో అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో గుర్తింపు వస్తుందని, అప్పుడే వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ఐసిడిఎస్ కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు సిడిపిఓగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందినచింతపల్లి శ్రీమతిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు.నగరంలోని పద్మనాయక మినీ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ వేడుకకు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో సిడిపిఓగా విధులు నిర్వహించిన శ్రీమతి మహిళలతో మమేకమై విధుల పట్ల అంకితభావంతో పనిచేశారని అన్నారు. ముఖ్యంగా శుక్రవారం సభలకు ఎక్కువమంది మహిళలను ఆహ్వానించి వారిలో చైతన్యం నింపారని తెలిపారు.ఉద్యోగ విరమణ అనివార్యమని, వారు కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల్లో లబ్ధి కోసమే రాహుల్ వ్యక్తిగత విమర్శలు

**ప్రధాని మోదీ మాతృమూర్తిపై అసభ్యకర భాష,**
**దూషణలు కాంగ్రెస్ కుసంస్కారానికి నిదర్శనం**

**రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి: బిజెపి నేతల డిమాండ్.**

కరీంనగర్, ఆగస్టు 30(వాయిస్ టుడే): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ లో పాల్గొన్న సభా వేదికపై నుంచి ప్రధాని మోదీ మాతృమూర్తిని దూషిస్తూ,అసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ కుసంస్కారానికి నిదర్శనమని బీజేపీ నేతలు మండిపడ్డారు.ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి జిల్లా శాఖ,కరీంనగర్ అసెంబ్లీ శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు , మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రధాని మోదీ తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు , దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందని విమర్శించారు. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు.మోడీ తల్లిపై రాహుల్ గాంధీ చేసిన వాక్యాలకు ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు సార్లు గుజరాత్ రాష్ట్ర సిఎం గా,11 ఏళ్లుగా దేశ ప్రధానిగా మోడీ తన రాజకీయ జీవితంలో ఈనాడు కూడా కుటుంబ సభ్యుల ప్రమేయం లేదని, ఎలాంటి ప్రభుత్వ లాంఛనాలు పొందడం లేదని ఆలాంటి మోడీ కుటుంబ సభ్యులపై చౌకబారు విమర్శలు చేస్తూ, ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందన్నారు. మోడీ తల్లిని దూషిస్తూ కాంగ్రెస్ నేతలు చేసిన అసభ్యకర భాషను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఈ సందర్భంగా కోరారు.



## బోయినపల్లి నూతన ఎస్ ఐ రమాకాంత్‌ను కలిసిన ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 30: ఇటీవల బోయినపల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రమాకాంత్ ను బోయినపల్లి ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి పిట్టల మోహన్, నాయకులు బోయిని మల్లేశం, నల్లమోహన్, బోయిని పరుశరాం, గుంటి జలంధర్, మెరుపుల జలంధర్, గంగిపల్లి మొండయ్య,గుంటి తిరుపతి, నక్క శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.



## ఓటర్ల జాబితా మరియు ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై అభిప్రాయాల సేకరణ

జమ్మికుంట, ఆగస్టు 30 (వాయిస్ టుడే): తేదీ 30/08/2025 శనివారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయం జమ్మికుంట నందు గ్రామ పంచాయతి ఓటర్ల జాబితా–2025 మరియు ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ టీ విజయ్ కుమార్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమస్త రాజకీయ పార్టీల అధ్యక్షుల తో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశం నందు బి.ఆర్.ఎస్. పార్టీ మండల అధ్యక్షులు పింగిలి రమేష్, కాంగ్రెస్ పార్టీ తరపున దుర్గల భాస్కర్, బి.ఎస్.పి పార్టీ మండల అధ్యక్షుడు దాసారపు మహేందర్, సిపిఐ పార్టీ మండల అధ్యక్షులు గజ్జి ఐలయ్య మరియు సిపిఎం పార్టీ మండల అధ్యక్షులు శీలం అశోక్ సమావేశానికి హాజరైనారు.



## వినాయక మండపాలను సందర్శించిన తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్

హుజురాబాద్ ఆగస్టు 30 (వాయిస్ టుడే): హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామములోని బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని ఆ గ్రామ పౌరుడు, తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మరియు ప్రధాన కార్యదర్శి సందేల వెంకన్న సందర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోతిరెడ్డి పేట గ్రామ ప్రజల విఘ్నాలను తొలగించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లునట్లు ఆ గణనాయకుడు ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించినారు. పోతిరెడ్డి పేట గ్రామ ప్రజల సౌభాగ్యమే తమ కోరికని గణనాధుని వేడుకున్నారు. అదేవిధంగా గ్రామ ప్రజలందరూ కలిసిమెలిసి ఐకమత్యంగా జీవించి సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమములో ఫోరమ్ రాష్ట్ర నాయకులు ఇప్పకాయల సాగర్ , రామ్ సారయ్య, శ్రీకాంత్ ముదిరాజ్ మాజీ ఉపసర్పంచ్ బొల్లె వేణి పోచయ్య, గాజుల హరీ, బొల్లెవేణి అజయ్, కంకణాల శ్రీకాంత్ పాల్గొన్నారు.



## రాజన్న ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టిన ఎల్. రమాదేవి

వేములవాడ, ఆగస్టు 30 (వాయిస్ టుడే) : వేములవాడ రాజరాజస్వామి ఆలయ ఈవోగా పదవి బాధ్యతలు చేపట్టిన రమాదేవి. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వస్తి వచనాలతో వారిని స్వాగతించారు. కళ్యాణ మండపంలో వేద పండితులు మరియు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సహాయ నిర్వాహక అధికారి జి. శ్రావణ్ కుమార్ స్వామివారి ప్రసాదం మరియు చిత్రపటాన్ని రమాదేవి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, వెల్ది సంతోష్, శ్రీ వి వెంకట ప్రసాద్, శ్రీ ఎం రాజేందర్ (సీనియర్ అసిస్టెంట్), శ్రీ ఓ భాస్కర్, శ్రీ బొడుసు మహేష్ మరియు ఆలయ వేద పండితులు పాల్గొన్నారు.






# ప్రపంచ స్థాయిలో సైన్సిస్టులుగా మేమే ముందుంటాం

### జమ్మికుంటలో జరిగిన విజ్ఞాన మేళలో శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థుల ఆనందోత్సవాలు

### పరిశీలకులు (జడ్జిలకు) అంతుచిక్కని ప్రయోగాలు

జమ్మికుంట ఆగస్టు 30 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణం శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విభాగ్ స్థాయి (కరినగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల,సిద్దిపేట జిల్లాలు) గణిత, విజ్ఞానం, సాంస్కృతీ విజ్ఞాన మేళ కార్యక్రమం రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 16 పాఠశాలల నుండి సుమారు 350 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరై మంచి మంచి ప్రయోగాలు నిర్వహిస్తూ జడ్జీల ద్వారాను మరియు వివిధ పాఠశాల విద్యార్థుల ద్వారా మెప్పు పొందారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఎంతో సంతోషం వెలుబరుస్తూ మేము రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా పాల్గొని జమ్మికుంటని స్ఫూర్తిగా తీసుకుంటామని ఆనందాన్ని వెలుబుచ్చారు, ఈ రెండు రోజులైనా కార్యక్రమంలో మొదటిరోజు ఉద్ఘటనలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారిని మంతెన హేమలత పాల్గొని విద్యార్థులు ఎంతో చక్కగా సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేసి వివరణ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన నిత్యజీవితంలో గణితం ఎంతగానో ఉపయోగం ఉంటుందని అలాగే చిన్ననాటి నుండే సైన్స్ పట్ల అభిలాషను పెంచుకొని సైంటిస్టులుగా ఎదగాలని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ నీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మనకు మనుగడ లేదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ముక్కాల సీతారాములు కరీంనగర్ విభాగ్ అధ్యక్షులు, తేళ్ళ రాజమౌళి, డాక్టర్ కనివేని తిరుపతి , బొడ్ల శ్రీనివాస్ మరియు డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ రాము పాల్గొన్నారు. రెండవ రోజు ముగింపు కార్యక్రమంలో మేచినేని దేవేందర్ రావు శ్రీ సరస్వతీ విద్యాపీఠం కరీంనగర్ విభాగ్ కార్యదర్శి , సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, ప్రబంధకారిని అధ్యక్ష కార్యదర్శులు శీలం శ్రీనివాస్, దాసరి రవీందర్ ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పొలసాని సుధాకర్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.





## చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

చిగురుమామిడి, 30 ఆగష్టు (వాయిస్ టుడే): కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ శనివారం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ (CCTNS)లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ – 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ–సమన్ల జారీ, టీఎస్–కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ–సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్–సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామాల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ , పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఎస్సై పి . సాయికృష్ణ మరియు అతని సిబ్బందిని పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ ఎస్సై సాయికృష్ణ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

### సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### నవాబుపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పనుల జాతర పనుల సమీక్ష

### కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామంటున్నా ఇందిరమ్మ లబ్ధిదారులు..




చిగురుమామిడి, 30 ఆగష్టు (వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పనుల జాతరలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, జరిగిన పనులపై సమీక్ష నిర్వహించారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున గ్రామంలోని పలు వార్డులో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరూ అధైర్య పడద్దని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 5వందల గ్యాస్ సబ్సిడీ, 200యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని చెప్పారు. గ్రామాల్లో లక్షలాది రూపాయల విలువ చేసే సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్లు అధికారంలో ఉండి ప్రజలను పట్టించుకోలేదని, ఏ ఒక్క పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ రేషన్ కార్డులు తదితర పథకాలు ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్, పచ్చిమట్ల జగన్, అందే సురేష్, ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందే మేకల పరుషరాములు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ షాబోద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతుబుద్దీన్ సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు వంగ కనకయ్య,వంటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి, గాదపాక సునీల్, సందబోయిన సంపత్ యాదవ్, ఎలగందుల లక్ష్మణ్, కానవేణి శివకుమార్, సంపత్ యాదవ్, తాజామాజీ ప్రతినిధులు శ్రీమూర్తి రమేష్, సుద్దాల ప్రవీణ్, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు కొక్కిస శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు పోలు శ్రీనివాస్, ఖాతా తిరుపతి, సాంబారి బాబు, జైపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఠాగూర్ దిలీప్ సింగ్, గూళ్ళ రాజు, యాదగిరి మండల యువజన నాయకులు వర్కోలు సంతోష్, గొట్టే రఘుబాబు, జిల్లెల్ల రమేష్, బోయిని ప్రశాంత్, మేకల రాజేందర్, కాశపాక సంపత్, బోయిని చింటు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.